B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 3, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:12 వెల రూ. 6/-

## టీటీడీపీ అధ్యక్షుడిగా బాబు మోహన్..?



అక్షరవిజేత, మెదక్ బ్యూరో:

టీటీడీపీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. టీటీడీపీ అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. టీటీడీపీ అధ్యక్షుడి రేసులో బాబూమోహన్, తీగల కృష్ణారెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్ ఉన్నారు.నెల రోజుల -మిగతా2లో


# దీపావళికి పేలని పొలిటికల్ బాంబులు



తెలంగాణలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలతాయి. తొమ్మిది నుంచి పది మంది కీలక నేతలు అరెస్టులు ఉంటాయి. వారు చేసిన తప్పులకు సంబంధించిన పక్కా ఆధారాలు సేకరించాం అని సియోల్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ ముగిసింది... కానీ బాంబులు పేలలేదు. పొలిటికల్ బాంబులు పేలతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వారం క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి టాపాసుకన్నా ముందే.. ఈ బాబులు పేలతాయని పేర్కొన్నారు. సియోల్ పర్యటన ముగిసిన తర్వాత ఇండియా బయల్దేరే ముందు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2లో

అక్షరవిజేత,ఎడిటర్ అనిల్ కుమార్

## కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు సిద్ధం





అక్షరవిజేత, మహబూబ్ నగర్ బ్యూరో:

తెలంగాణలో అతి పురాతన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన క్షేత్రం మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురం సమీపంలో వెలసిన కురుమూర్తి దేవస్థానం. కురుమూర్తి క్షేత్రం పేదల తిరుపతిగా% స్వామివారు పేదల శ్రీవారిగా ప్రఖ్యాతి. ఇక్కడి ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం తిరుమల తలపిస్తుంది. ఇక్కడ కూడా శ్రీవారు ఏడు కొండలను తన ఆవాసంగా మలుచుకున్నాడు. దేవరగట్టుపైనున్న కాంచన గుహలో శ్రీ వేంకటేశ్వర స్వామి, లక్ష్మీ సమేతంగా స్వయం భువుగా కొలువుదీరి ఉన్నాడు. తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రతీరూపమే ఇక్కడి స్వామివారని భక్తుల నమ్మకం. కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వర స్వామి విగ్రహం తిరుపతి వేంకటేశ్వర స్వామి మూర్తిని పోలి ఉండటం ఇక్కడ విశేషం.పాలమూరు ప్రజల ఇలవేల్పు దైవం కురుమూర్తిస్వామి వారు. ఏడు కొండల మధ్య లక్ష్మి సమేతంగా వెలిసిన శ్రీ వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది.18వ తేది వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. -మిగతా2లో

## మహారాష్ట్రలో.. గులాబీ గుడ్ బై...



రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు.

అక్షరవిజేత,ముంబై -మిగతా2లో

## మరో 40 ఏళ్ల కోసం బాబు ప్లాన్

-2లో

## ట్రబుల్స్ షూట్స్ చేయలేక... ఒంటరిగా...



వైసీపీ అధినేత వైఎస్ జగన్ పక్కా బిజినెస్ మ్యాన్. అంత వరకే. ఆయన రాజకీయాలు డీల్ చేయడంలో ఎంత వీక్ అనేది మొన్నటి ఎన్నికల్లోనే అర్థమయింది. ఇక ఫ్యామిలీని డీల్ చేయడంలోనూ అదే బలహీనత ఉందని కూడా నిన్నటితో పూర్తిగా స్పష్టమయింది. కన్న తల్లి జగన్‌కు అడ్డం తిరగడంతోనే అర్థమయింది. ఇటు రాజకీయంగా సరైన నిర్ణయాలు తీసుకోలేక అధికారాన్ని మళ్లీ చేజిక్కించుకోలేదు. అలాగే ఆయన కుటుంబాన్ని కూడా సరిగా డీల్ చేయలేక నలుగురిలో నవ్వుల పాలవుతున్నారు. ఆస్తుల వివాదం ఆయన ఇమేజ్ ను చాలా వరకూ డ్యామేజీ చేసిందనే చెప్పాలి. దానిని ఇంత వరకూ ఏ రాజకీయ నేత అయినా.. అందులోనూ ముఖ్యమంత్రిగా మరోసారి బాధ్యతలను తీసుకోవాలని అనుకుంటున్న వారు చేయడం ఎంత వరకూ సబబన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి.

అక్షరవిజేత,కడప ప్రతినిధి: -మిగతా2లో

## తిరుమలలో దళారి వ్యవస్థపై నిఘా





అక్షరవిజేత,తిరుమల ప్రతినిధి:

తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాస. ఎలాగైనా తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలన్న ఆత్రుత. సామాన్యుడి నుంచి సంపన్నుడి దాకా వెంకన్న దర్శనం కోసం చేసే ప్రయత్నం కొందరు దళారులకు వ్యాపారంగా మారింది. ఇందులో భాగంగానే సిఫారసు లేఖలకు గిరాకీ నెలకొంది. ఆన్లైన్, ఆఫ్లైన్ లో శ్రీవారి దర్శనం టికెట్లు లభించని కొందరు భక్తులు, సిఫారసు లేఖలు దక్కని మరికొందరు అవసరమే ఆసరాగా తిరుమలలో దళారీల దందా కొనసాగుతోంది. కొండపై దళారు వ్యవస్థకు మంగళం పడేలా ఎన్నో చర్యలు చేపట్టిన టిటిడి పటిష్ట నిఘా కొనసాగిస్తోంది. అయినా ఏదో ఒకలా దళారీల దందా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇందులో భాగంగానే వీఐపీల సిఫారసు లేఖలు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోయింది. -మిగతా2లో

# దీపావళికి పేలని పొలిటికల్ బాంబులు

పర్యటన ముగిసింది. మంత్రుల బృందం ఇండియాకు వచ్చింది. దీపావళి పండుగ కూడా ముగిసింది. కానీ, తెలంగాణ అంతా గురు, శుక్రవారాల్లో దీపావళి బాంబులే బాగా పేలాయి. జన్వాడ ఫామ్‌హౌస్ విషయంలో ఓ పొలిటికల్ బాంబు పేలినట్లు అనిపించినా..అది కూడా తుస్సుమంది. దీంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌పై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. మంత్రి పొంగులేటి తెలంగాణ ప్రజలను ఫూల్స్ చేశారని అంటున్నారు. ఇక పొలిటికల్ బాంబులు ఎలా పేల్చాలో గులాబీ బాస్ కేసీఆర్ దగ్గర సీఎం రేవంత్‌రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచిస్తున్నారు.మాటల మాంత్రికుడు కేసీఆర్. ఇది ఎవరూ కాదనలేని నిజం. అంతటి మాటల మాంత్రికుడికే గత ఎన్నికల్లో చెక్ పెట్టిన ధీరుడు రేవంత్‌రెడ్డి. బీఆర్ఎస్‌ను చిత్తుచేసి గత నవంబర్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అంతేకాదు.. పార్టీని గెలిపించిన యోధుడిగా సీఎం పీటం దక్కించుకున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అంత ఈజీ కాదు. కానీ అది రేవంత్‌రెడ్డికే సాధ్యమైంది. ఇక ఈ విజయం కేసీఆర్‌ను బాగా కుంగదీసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట తల ఎత్తుకుని నిలబడలేని పరిస్థితి. అందుకే అసెంబ్లీకి కూడా రాలేకపోతున్నారు. అయితే ఇంతటి ధీరుడు అయిన రేవంత్‌రెడ్డి మాత్రం పాలనలో ప్రత్యర్థులను కట్టడి చేయలేకపోతున్నారు. కేసీఆర్‌ను మరిపించేలా పాలన చేయలేక పోతున్నారు. మరో నెల రోజుల్లో సీఎం పదవికి ఏడాది పూర్తి కావొస్తుంది. కానీ రేవంత్ తన మార్కు పాలన చూపించారా.. రాజకీయ పరిణతి ప్రదర్శించారా? కేసీఆర్‌లా చాజకీయ చతురత ప్రదర్శించారా.. అనే ప్రశ్నలకు రేవంత్‌కు కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తున్నాయి. హామీల అమలు పక్కన పెడితే.. రాజకీయ ప్రతిభ, చతురత అన్నది నాయకుడుకి చాలా అవసరం. ఇది రేవంత్‌రెడ్డిలో లోపించిందనే చెప్పాలి. తెలంగాణ ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ 67 సీట్లతో అధికారంలోకి వచ్చింది. అంటే భారీ మెజారిటీ ఏం కాదు. కానీ కేసీఆర్ తన రాజకీయ చతురత ఉపయోగించి కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేలను టీఈఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. మజ్లిస్‌ను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. 2018 ఎన్నికల నాటికి పార్టీని తిరుగులేని శక్తిగా మార్చారు. కానీ రేవంత్ ఏడాది పాలన చూస్తే అలాంటి చతురత ఏమీ కనిపించడం లేదు. కేసీఆర్ పొలిటికల్ గేమ్‌కు అందరూ ఫిదా అయ్యారు. కానీ, రేవంత్ గేమ్ పేలవంగా ఉంది. దీంతో కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కూడా ఇపుపడు ఎందుకు చేరామా అని బాధపడుతున్నారు.ఇక రేవంత్ విషయానికి వస్తే చేతలకాన్నా.. మాటలే ఎక్కువ. ఆయన ప్రభుత్వంలో కీలక మంత్రులు సైతం అదే పరిస్థితి. విపక్ష బీఆర్ఎస్‌ను ఖాళీ చేయిస్తామన్న మాట కాకున్నా.. ప్రతిపక్ష హోదా అన్నా లేకుండా చేయలేకపోయారు. మాటలు మాత్రం బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని పెద్దపెద్ద మాటలు చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవలేదు. కనీసం ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా దానం నాగేందర్, అరికెపూడి గాంధీ మినహా మరెవరినీ పార్టీలో చేర్చుకోలేక పోయారు.దీంతో ఆయన ఆపరేషన్ ఆకర్ష్ ఓ ఫ్లాప్ షోగా మారింది. బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తామన్నది బిల్డప్పే అన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. రేవంత్‌రెడ్డి లాగానే ఆయన మంత్రుల మాటలు కూడా పేరు గొప్ప ఊరు దిప్ప అన్నట్లుగా ఉన్నాయి. తాజాగా పొంగులేటి చేసిన పొలిటికల్ బాంబుల మాటలన్నీ తుస్సుమన్నాయి. బాంబుల విషయం పక్కన పెడితే.. కనీసం సీమ టపాకాయలా కూడా పేలలేదు. దీంతో కేవలం రేవంత్‌లాగానే సంచలనాలకే మాటలు పరిమితం అవుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది రేవంత్ సర్కార్ అసమర్థపాలనకు నిదర్శనమన్న భావన కలుగుతోంది.రాజకీయంగా ఓ నిర్ణయం తీసుకున్న తర్వాత ముందుకే వెళ్లాలి. యూటర్న్ తీసుకోకూడదు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి నిలబడలేక పోతున్నారని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పొలిటికల్ బాంబులు పేల్చడంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. ఒకవేళ అంతటి నైపుణ్యం రాలేదనుకుంటే.. ప్రకటనలు చేయడం, చేయించడం మానుకోవాలి. ఆయన, ఆయన మంత్రులు చేస్తున్న మాటలు, సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు రివర్స్‌గా కాంగ్రెస్‌కే తాకుతున్నాయి.

## టీటీడీపీ అధ్యక్షుడిగా బాబు మోహన్..?

క్రితం చంద్రబాబును బాబూమోహన్ కలిశారు. అలాగే, రెండు రోజుల క్రితం ఆయన టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే చంద్రబాబును కలిసి పార్టీలో చేరతానని తీగల కృష్ణా రెడ్డి చెప్పారు. ఆదివారం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు.తెలంగాణలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ ప్రారంభించింది. జీహెచ్ఎంసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే యోచనలో టీడీపీ ఉంది. వారం పది రోజుల్లో టీటీడీపీ కొత్త అధ్యక్షుడిని చంద్రబాబు నాయుడు ప్రకటించనున్నారు. బాబూమోహన్ వైపే చంద్రబాబు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బాబూమోహన్ బీజేపీలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత బీజేపీకి ఆయన రాజీనామా చేశారు. అనంతరం కేఏ పాల్‌కు చెందిన ప్రజాశాంతి పార్టీలో చేరారు. అందులో నుంచి టీడీపీలో చేరారు.

## కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం

ఉమ్మడి పాలమూరు జిల్లానుంచే కాకుండా తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తోంది ఆలయ కమిటి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి అలంకరణ, ఉద్దాల మహోత్సవం, స్వామి వారి కళ్యాణం ప్రధాన ఘట్టాలు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి క్షేత్ర ఆవరణ అంతా దుకాణాలు, లక్షలాది భక్తులతో ఎంతో సందడిగా మారుతుంది. ప్రధాన ఘట్టాలతో పాటు, బ్రహ్మోత్సవాలకు సుమారు 10లక్షల మంది వరకు భక్తులు హాజరవుతారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఉద్దాల(పాదుకలు) ఊరేగింపు ఉత్సవమే ప్రధాన ఘట్టం. ఈ వేడుకలో భాగంగా మొదట పల్లమర్రి నుంచి చాటను ఊరేగింపుగా వడ్డేమాన్ గ్రామం వరకు తీసుకువస్తారు. అక్కడే నియమ నిష్ఠలతో స్వామివారి పాదుకలను తయారు చేస్తారు. అక్కడి నుంచి ఊరేగింపుగా కురుమూర్తి దేవస్థానం వరకు తీసుకువస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తారు. శ్రీవారి ఉద్దాలను దర్శిస్తే ఎలాంటి సమస్యలు ఉన్న తొలగిపోయి%ొ% అంత మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. శ్రీ వేంకటేశ్వరస్వామి వారు ఇక్కడకు రావడా నికి రెండు రకాల పురాణగాథలు ఉన్నాయి. ఇందులో%ొ% తిరుపతి నుంచి కురుమూర్తికి రా వడానికి కారణం కుబేరుని అప్పుల బాధ నుండి తప్పించుకోవడానికి. తిరుపతి నుంచి ఇక్కడికి ఉత్తర ముఖంగా వస్తున్న సమయంలో సుగంధభరిత నానాఫల పక్షాలతో కనబడిన గుట్టపై కాసేపు విశ్రమిద్దామనే లక్ష్మీదేవి కోరిక మేరకు స్వామి ఇక్కడ ఆగినట్టు పురాణ గాథ. దాదాపు 900 సంవత్సరాల నుండి స్వామి వారు పూజలు అందుకున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది.ఇక ప్రతి ఏడు కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఈ ఉత్సవాలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలిరానున్నారు. నెల రోజుల పాటు స్వామివారి జాతర కన్నుల పండువగా సాగుతుంది. దీంతో వచ్చే భక్తుల ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు ఆలయ కమిటీ, జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. భద్రత కోసం పోలీస్ కంట్రోల్ రూం నుంచి సీసీ కెమరాలతో పర్యవేక్షించనున్నారు. 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు కాల క్షేపంతో పాటు, వారిని చైతన్య పరిచేందుకు కళాజాతాలు, నాటక ప్రదర్శనలు, సంగీత విభావరులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా కురుమూర్తి స్వామి వారు నిలుస్తున్నారు. కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో భక్తులు తరలివచ్చి స్వామివారికి దాసంగం సమర్పిస్తారు. కొత్తకుండలో తొలిపంట ధాన్యంతో నైవేద్యం పెడతారు. అనంతరం అక్కడే ఆ రాత్రి బస చేసి%ొ%ఆధ్యాత్మిక చింతనలో గడుపుతారు. పాలమూరు జిల్లాలోని కొండలలో నెలకొన్న కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గతేడాది అసెంబ్లీ ఎన్నికలు ఆటంకం కలిగించాయి. దీంతో ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు భావిస్తున్నారు.శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతోంది %ు+ూ=జ% . జాతరలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం ఈ నెల 8వ తేదిన ఉండగా.. 7 నుంచి 9వ తేది వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా రోజుల్లో ప్రత్యేక బస్సులను హైదరాబాద్ నుంచి సంస్థ అందుబాటులో ఉంచుతోంది. ఎంజీబీఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు వెళ్తాయి. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంది. టికెట్ల బుకింగ్ కోసం %్తరంతీ.ఎబం.ఱఅ% వెబ్ సైట్‌ను సంప్రదించగలరు. ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకుని సురక్షితంగా శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోంది.

# తిరుమలలో దళారి వ్యవస్థపై నిఘా

ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు పీఆర్వోలు, పీఏలుగా వ్యవహరిస్తున్న కొందరు దళారీలతో చేతులు కలిపి వెంకన్న దర్శనంలో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇలా అడ్డంగా దొరికిపోతున్నారు.ఇలా శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు దర్శనం టికెట్లు, వసతి గదులు అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక తిరుమల ప్రక్షాళన పై దృష్టి సారించడంతో తిరుమలలో దళారీల దందా కు కళ్లెం వేసేలా నిఘా పెరిగింది. టీటీడీ విజిలెన్స్ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా దృష్టి సారించి దళారీలను ఏరి వేసే పని ప్రారంభమైంది. సి ఆర్ ఓ ఆఫీస్, జేఈవో కార్యాలయం, ఎంబీసీ 34, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ల వద్ద నిఘా పెరిగింది. అనుమానితులను అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్న విజిలెన్స్ వింగ్ దళారీ వ్యవస్థలో అసలు సూత్రధారుల పాత్రలను బయటపెడుతోంది. గత ఐదేళ్లుగా తిరుమలలో కొనసాగిన దళారీల దందాపై నమోదైన కేసులను పరిశీలిస్తోంది. 2019లో 50, 2020లో 34, 2021లో 46, 2022 లో 72, 2023లో 57, 2024లో ఇప్పటిదాకా 38 కేసులు నమోదయినట్లు టీటీడీ విజిలెన్స్ విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4నెలల్లో 18 కేసులు నమోదు కాగా దళారులు, ఇతర మోసగాళ్ళ మోసాలపై 64 వరకు ఫిర్యాదులు విజిలెన్స్ కు వచ్చాయి. ఈ మధ్యనే వైసీపీ ఎమ్మెల్సీ పిఏ వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను రూ. 65 వేలకు విక్రయించినట్లు తిరుమల వన్ టౌన్ పిఎస్ లో కేసు నమోదు అయింది. పుదుచ్చేరి సీఎం కార్యాలయం నుంచి సిఫారసు లేఖను పొందిన దళారీ విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను విక్రయించి అడ్డంగా దొరికిపోయాడు. ఇక తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం అతిథి గృహాల్లోనూ దళారీల దందా కొనసాగుతున్నట్లు విజినెస్ గుర్తించింది. లాకర్లు తీసుకునే భక్తులను బురిడీ కొట్టించిన ఆన్ లైన్ మోసగాడి వ్యవహారం కూడా వెలుగు చూసింది. ఆదార్ తో శ్రీవారి దర్శనం గదులను తరచూ తీసుకునే వారిని గుర్తించేందుకు టీటీడీ ఆధార్ సీడింగ్ ను కూడా ప్రారంభించబోతుంది. ఈ మేరకు అనుమతులు తీసుకున్న టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే పూర్తిస్థాయిలో ఆధార్ డేటాతో దళారులను గుర్తించే పని చేపట్టనుంది. దళారీలను ఏరివేసేందుకు టెక్నాలజీని కూడా అందుబాటులోకి టీటీడీ తీసుకురాబోతోంది. దళారులను గుర్తించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 18004254141 ను కూడా అందుబాటులోకి తెచ్చింది టీటీడీ విజిలెన్స్.ఇక విఐపి సిఫారసు లేఖలే దళారీల దందా కు ఆదాయ వనరుగా మారిపోగా మరోవైపు సిఫారసు లేఖలపై ఒక్కొక్కరిది ఒక్కో వాదనగా మారిపోయింది. తెలంగాణ నుంచి వచ్చే విఐపి సిఫారసు లేఖలను అనుమతించని టీటీడీ వైఖరి పై ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల డిమాండ్ ఇప్పుడు చర్చగా మారింది. తెలంగాణ ప్రజా ప్రతినిధులు స్వయంగా వస్తే దర్శనం అవకాశం కల్పిస్తున్న టీటీడీ సిఫారసు చేస్తే అనుమతించని పరిస్థితి ఉంది. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలందరూ టీటీడీ తమ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోందిఇలా సిఫారసు లేఖల వ్యవహారంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల వార్నింగ్ ను పట్టించుకోని టీటీడీ ఇప్పటిదాకా దీనిపై ఏ నిర్ణయము తీసుకోలేదు. అయితే సిఫారసు లేఖలపై కొందరు స్వామీజీల వాదన మరోలా ఉంది. అసలు విఐపి సిఫారసు లేఖలనే రద్దు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నారు.. శ్రీవారి దర్శనంలో అందరూ సమానులే అని ఏపీ సాధు పరిషత్ స్వామీజీలు పేర్కొంటున్నారు.ఇలా సిఫారసు లేఖల పై ఎవరి వాదన ఎవరిది కాగా, తిరుమలలో సిఫారసు లేఖలే కొందరు దళారీలకు పెట్టుబడిగా మారిపోయింది. దీంతో సిఫారసు లేఖల వ్యవహారం పై ఏపీ సర్కార్ నిర్ణయం ఏంటి, కొత్త పాలక మండలి ఈ సమస్యను ఎలా ఎదుర్కోబోతోందన్నదే సవాలుగా మారబోతోంది.

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై...

నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు.ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు.భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది. గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే %ొ% తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరత్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరత్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు.జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకున్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

# ట్రబుల్స్ షూట్స్ చేయలేక...ఒంటరిగా....

తల్లి విజయమ్మ కూడా జగన్ పక్షాన నిలవలేదంటే తప్పు జగన్ వైపు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూసైనా రాజకీయాల్లో, కుటుంబ పరంగా ఎలా డీల్ చేయాలో తెలుసుకోలేకపోతే ఎలా? అని వైసీపీ సీనియర్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మన కళ్ల ఎదుటే చంద్రబాబు కుటుంబంలో ఉన్న ఎన్ని సమస్యలు తలెత్తినా ఎంత జాగ్రత్తగా డీల్ చేయగలిగారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎన్టీఆర్ నుంచి ముఖ్యమంత్రి పదవిని తీసుకున్నటప్పుడు కూడా నందమూరి కుటుంబాన్ని మొత్తాన్ని ఒక తాటిపైకి తీసుకురాగలిగారు. పార్టీని తన చేతుల్లోకి తీసుకోవడంలో చంద్రబాబుకు దగ్గరుండి సహకరించింది నందమూరి, దగ్గుబాటి కుటుంబాలే. ఇక ఆ తర్వాత ఆయనకు రాజకీయంగా తిరుగులేదు. మరోవైపు తన వారసుడు లోకేష్ తో నందమూరి బాలకృష్ణ కుమార్తెతో వివాహం చేసి మరీ గట్టి పర్చేశారు. ఇక ధోకా లేకుండా తనకు, రాజకీయాల్లో, ఆస్తుల విషయంలో తిరుగులేకుండా చేసుకోగలిగారు.కానీ జగన్ విషయంలో ఏమైంది. అన్నింటికీ పూర్తి విరుద్ధం. ఒకసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత తాడేపల్లి క్యాంప్ కార్యాలయం గడప దాటకుండా గడిపేశారు. కార్యకర్తలను దూరం చేసుకున్నారు. వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలకు పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వకుండా నియంతలా వ్యవహరించారు. కేవలం సంక్షేమ పథకాలను నమ్ముకుని నట్టేట మునిగారు. ఎమ్మెల్యేలను, మంత్రులను నియోజకవర్గాలను మార్చి భంగపడ్డారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వకుండా అధికారాన్ని చేజేతులా కోల్పోయారు. పింఛను కూడా పెంచనని చెప్పి ఓట్లను తనకు కాకుండా చేసుకున్నారు. ఎలాంటి హామీలు ఇవ్వకుండా కేవలం తన బటన్ నొక్కడమే తనకు మరోసారి విజయం తెచ్చిపెడుతుందని గుడ్డిగా నమ్మారు. అదే చివరకు కొంపముంచింది. ఇప్పటికీ మద్యం, ఇసుక విషయాల్లో తన స్టాండ్ మార్చుకోలేదంటే మూర?త్వమని భావించాలా? డీల్ చేయడం తెలియదని అనుకోవాలా? అనేది వైసీపీ నేతలకే తెలియడం లేదు.ఇక కుటుంబంలో సమస్యను సీరియస్ గా తీసుకోవాల్సిన జగన్ లైట్ గా తీసుకున్నారు. తన చెల్లెలు వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. రాహుల్ గాంధీని చూశారుగా.. తన సోదరి ప్రియాంకకు వాయనాడ్ స్థానంలో అభ్యర్థిగా ప్రకటించారు. చంద్రబాబు బాలకృష్ణను ఎమ్మెల్యేగా చేశారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా తన సోదరుడు నాడు వైఎస్ వివేకానందరెడ్డిని ఎంపీగా, ఎమ్మెల్యేగా చేశారు. ఇన్నీ తెలిసినా షర్మిలను దూరం పెట్టారు. చివరకు ఆస్తుల వివాదాన్ని కూడా కొని తెచ్చుకున్నారు. కనీసం ఆస్తుల వివాదాన్ని అయినా పట్టుకుని లాగకుండా.. పట్టు విడుపులు ప్రదర్శించి ఉంటే కొంత వరకూ రాజకీయంగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు తనంతట తానే ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చినట్లయింది. అంటే ఎంతమందిని చూసైనా జగన్ నేర్చుకోరా? జగన్ కు తెలియదని కాదు. తెలిసీ తప్పటడుగులు వేస్తున్నారంటే.. డీల్ చేయడం రాదని అనుకోవాలా? లేక నేనింతేనంటూ మొండితనంతో ముందుకు వెళ్లాలనుకుంటున్నారా? అన్నది మాత్రం ఆయనకే తెలియాలి. జగన్ ను ఆ దేవుడే రాజకీయంగా కాపాడాలి అంటున్నారు వైసీపీ నేతలు. జగన్ ఇప్పుడు కుటుంబంలోనూ ఒంటరి వాడయ్యాడు.

# మరో 40 ఏళ్ల కోసం బాబు ప్లాన్

అక్షరవిజేత,విజయవాడ బ్యూరో:

ప్రాంతీయ పార్టీ నాలుగు దశాబ్దాల పాటు మనగలగడం అసమాన్యం. కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం దానిని అధిగమించింది. పుష్కరకాలం ఎన్టీఆర్ ఆ బాధ్యతలు చూడగా.. మూడు దశాబ్దాలకు పైగా పార్టీని నడిపించారు చంద్రబాబు.తెలుగుదేశం పార్టీలో సీనియర్లకు కొదువ లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకున్న నాయకులు కూడా ఉన్నారు. చంద్రబాబుతో సమకాలీకులు కూడా ఉన్నారు. చంద్రబాబు సర్కారులో కీలక పదవులు అనుభవించిన వారు ఉన్నారు. అయితే చాలామంది సీనియర్లు రిటైర్మెంట్ ఆలోచనలో ఉన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమకు తాముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చాలామంది తమ వారసులను తెరపైకి తెచ్చారు. అయితే ఇక్కడే ఒక పరిణామం. ఎన్నికల్లో పోటీ చేసి చాలామంది సీనియర్లు గెలిచారు కూడా. కానీ వారికి సైతం మంత్రి పదవులు దక్కలేదు. అటు నామినేటెడ్ పదవుల్లో సైతం యువతకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. దాదాపు అన్ని కొత్త మొఖాలే. తెలుగుదేశం పార్టీ మరో నాలుగు దశాబ్దాల పాటు ఉనికి చాటుకోవాలంటే.. యంగ్ జనరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు నారా లోకేష్ ను దృష్టిలో పెట్టుకొని సైతం యంగ్ టీంను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబు సన్నిహిత నేతలు సైతం అలా పక్కకు తప్పుకున్నారు. వారి ప్లేసులో వారసులు వచ్చారు. చంద్రబాబుకు తండ్రులు సపోర్ట్ చేస్తే.. లోకేష్ కు తనయులు ఇప్పుడు మద్దతుగా నిలవడం విశేషం. ఇదంతా పక్కా ప్లాన్ తోనే జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈసారి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పదిమందికి మంత్రి పదవులు దక్కాయి. చంద్రబాబుతో పోటీగా రాజకీయం చేసిన హేమాహేమీలను సైతం పక్కన పడేశారు. అయితే అది పార్టీ కోసం తీసుకున్న నిర్ణయం కావడంతో సీనియర్లు ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయలేదు. మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసి వైసిపి కి ఛాన్స్ ఇస్తే.. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు కూడా ఇబ్బంది అవుతుందని సీనియర్లకు తెలుసు. అందుకే ఈ విషయంలో సీనియర్లు మౌనంగా ఉన్నారు. పదవులు దక్కలేదన్న అసంతృప్తి ఎక్కడా కనిపించకుండా చూసుకుంటున్నారు. ఎన్నికల్లో సీనియర్ నేతలుగా ఉన్న అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, గౌతు శ్యామసుందర శివాజీ, జెసి ప్రభాకర్ రెడ్డి, పతివాడ నారాయణ స్వామి నాయుడు లాంటి నేతలు పక్కకు తప్పుకున్నారు. అవకాశం ఉన్నచోట వారి వారసులను తెరపైకి తెచ్చారు. చంద్రబాబు పిలిచి మరీ వారికి టిక్కెట్లు ఇచ్చారు. వారంతా ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే నేతల వారసులకు సంబంధించి టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ కు మాత్రమే మంత్రి పదవి దక్కింది. అయితే చాలామందికి ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా, కొత్తగా గెలిచినా మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇదంతా ఓ నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ ఉనికి కోసమేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దీపావళి వేళ ఆదివాసీల దండారి ఉత్సవ హేళ

అక్షర విజేత మామడ:



మండలం లోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంత గూడేల్లోని ముఖ్యం గా ఆదివాసీ రాజ్ గోండులు అధిక సంఖ్యలో నివాసం వుండే గాయద్ పల్లి,రచకోట,బురదపల్లి మొర్రిగూడెం,పులిమడుగు, వాస్తాపూర్ మున్నగు గ్రామాల్లో ప్రతీయేట ఆశ్వీయుజ మాసం దీపావళి పండుగకు ముందు నుండి సంప్రదాయ గుస్సాడి నృత్యం తో ప్రారంభమై వారం రోజుల పాటు జరిగి చివరగా కోలబోడి తో దండారి ఉత్సవం ముగుస్తుంది. ఈ ఉత్సవ వేడుకల్లో భాగంగా చిన్నా,పెద్దా ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయ వస్త్ర,వేశాలంకరణ లో యువతీ యువకులు కోలాటాలు,డప్పులు మరియు అన్నిరకాల సాంప్రదాయ సంగీత వాయిద్యాల తో ఉత్సాహం గా లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఆదివాసీల ఆరాధ్యదైవం ఎత్మసూర్ వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.

## సిఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్లు స్వాధీనం





**అక్షర విజేత సిద్దిపేట**

సాయికుమార్, నవీన్, రవి అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది.

## సదరు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం**

లిమహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో "నేతాజీ యువజన సంఘం" ఆధ్వర్యంలో యాదవుల సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా జరుపుకునే సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి,పాల్గొన్నారు. మాట్లాడుతూ యాదవ సోదరులకు సదర్ మరియు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దున్న రాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లల లక్ష్మయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్ రెడ్డిగల సుమన్ ,బాట సురేష్ ,మీగడ రాజు ,శేఖర్ రెడ్డి, అశోక్, సుధాకర్ ,తిరుమలేష్, పొట్టోళ్ల నరసింహ,బాట బిక్షపతి స్థానికయువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి




**అక్షర విజేత సిద్దిపేట**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్యాల విజయేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోనమల్ల రాములు, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనీ, పిఆర్ సి వెంటనే అమలు చేయాలనీ,ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఎమ్ ఎల్ సి ఓటు హక్కు కల్పించాలని,కుల గణన విధులను కేవలం ప్రభుత్వ,స్థానిక సంస్థల మరియు ఎయిడెడ్ ప్రాథమిక, పాఠశాలల ఉపా ధ్యాయులకు మాత్రమే కేటాయించడాన్ని ఖండిస్తూ,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి మధ్యాహ్న భోజనం పెట్టించి తరువాత సెన్సెస్ విధు లకు హాజరు కావాలని ఉత్తర్వులు ఇచ్చారని, మద్యాహ్నం సర్వేకు వెళ్ళితే గ్రామస్తులు ఎవ్వరు అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో అధికంగా ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి సర్వే విధులు కేటాయించాలని,ఉదయం పూట సర్వే నిర్వహించి,పాఠశాలల కు ఆటంకం కలగకుండా నిర్వహించే విధంగా కుల గణన ఉత్తర్వులను సవరించి విడుదల చేయాలని డిమాండ్ చేసారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోనమల్ల రాములు ఉద్యోగ విరమణ అభినందన సభ రేపు అనగా 03 తారీకు11 నెల. 2024 నాడు సిద్దిపేట పట్టణం లోని విపంచి కళా నిలయం లో టిఫిటిఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ అద్వర్యం లో నిర్వహించడం జరుగుతుందని దానిని విజయవంతం చేయాలనీ కోరారు. ఇట్టి సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సుంచునరేందర్,రాష్ట్రకౌన్సిలరు రాజులు,రాజయ్య, తిరుపతి, రామస్వామి, ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి, పాపి రెడ్డి అజీజ్, ప్రభాకర్, కార్యదర్శులు సత్యనారాయణ, శివాజీ, రాంరెడ్డి, రాములు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలు



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

మర్రిపాడు మండల కేంద్రంలోని జెసిఎస్ కార్యాలయం వద్ద దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతం రెడ్డి జయంతి వేడుకలను వైసిపి మండల నాయకుడు సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టి మేకపాటి గౌతం రెడ్డిని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రజలందరికీ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల సత్వర మార్గం కు ఎనలేని కృషి చేశారని అర్ధాంతరంగా మనందరిని విడిచిపెట్టి వెళ్లిపోవడం చాలామంది అభిమానుల కార్యకర్తల్లో తీరని లోటుగా మారిందని బ్రాహ్మణపల్లి బాహుబలి గా పేరుగాంచిన మేకపాటి గౌతమ్ రెడ్డి మనందరి మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలను అందిపుచ్చుకొని మేకపాటి విక్రం రెడ్డి ఆయన ఆశయాలను అమలపరిచే ఆశయ సాధకుడిగా ఎనలేని కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, దుద్దుగుంట జయరామిరెడ్డి, బొర్రా ఓబుల్ రెడ్డి,గంగినేని బాబు, చంద్రా నారాయణ స్వామి,దశరథరామిరెడ్డి, పొంగూరు సుధాకర్, గోగుల నాగరాజు,షేక్ మౌలాలి,బొర్రా విష్ణు వర్ధన్ రెడ్డి,వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్రాహ్మణపల్లి బాహుబలి గౌతముడి జయంతి వేడుకలు..






**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

మర్రిపాడు మండల పరిధిలోని మేకపాటి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లి లో దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతం రెడ్డి 53వ జయంతి ని పురస్కరించుకొని నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మేకపాటి గౌతం రెడ్డి అభిమానులు ఆయనతో గడిపిన జ్ఞాపకాలను నెమరువెసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. భౌతికంగా మా అందరి మధ్య లేకపోయినా ఆయన చూపిన చొరవ స్నేహభావం ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్రగా చిరస్థాయిగా నిలిచిపోయింది అంటూ నిన్ను మరువలేం గౌతమ్ అన్న అంటూ.. జోహార్ గౌతమ్ అన్న అంటూ తమ అభిమాన నాయకుడిని మరోమారు గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకు నియోజకవర్గం లోని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు మరియు మేకపాటి అభిమానులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు అండగా షీటీం




- పిల్లల,మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలి.
- స్కూల్ లలో పనిచేసే ఉపాధ్యాయులకు
- షీటీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలియపరచాలి.
- హాట్స్పాట్స్ వద్ద, స్కూల్ లలో మరిన్ని ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి.
- హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి.



**అక్షర విజేత సిద్దిపేట**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీటీమ్ , సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని సూచించారు.మహిళలకు, ఆడపిల్లలకు షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు.అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసి నితిన్ రెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395ను బేషరతుగా రద్దు చేయాలి

- మీడియా అకాడమీ ఛైర్మన్‌కు అక్రీడేషన్ కమిటికి లింక్ ఏమిటి ?
- అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి లింగం
- అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో రాష్ట్రములోని అన్ని జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటికి టి.పి.జె.యూ విజ్ఞప్తి.

**అక్షర విజేత గజ్వేల్:**

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రెడిషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని,అట్టి జీవోను వెంటనే సవరించి,ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం నిర్మాణం అయిన తెలంగాణ రాష్ట్రములోని అన్ని జర్నలిస్ట్ సంఘాలకు ప్రభుత్వం అక్రెడిషన్ కమిటీలో స్థానం కల్పించాలని అఖిల భారత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి లింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలకు,చిన్న,మాధ్యమిక పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియా,ఫొటో,వీడియో జర్నలిస్ట్,మహిళా జర్నలిస్టులకు అక్రెడిషన్ కమిటీలలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకోవాలని వడ్డేపల్లి లింగం కోరారు.ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తమ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని,అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇవ్వడం ఒక ఆనవాయితీగా ఉండాలే కానీ ఆంక్షలు పెట్టి జర్నలిస్ట్ లను ఇబ్బందులు పెట్టే సంస్కరణలు మానుకోవాలన్నారు.తెలంగాణలో గత ప్రభుత్వం 2015లో అక్రెడిటేషన్ రూల్స్‌తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని,అట్టి రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ,కే.శ్రీనివాస్ రెడ్డి,క్రాంతికిరణ్,కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్‌ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని,లోపాలు ఉన్న వాటిని కొన్ని సవరణలు చేస్తూ తాజాగా కొన్ని మార్గదర్శకాలు తెచ్చేది పోయి ఉన్న ఒక జర్నలిస్ట్ సంఘం ప్రాపకం కోసం



అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రస్తుతం ప్రభుత్వం జీవో 1395ను జారీ చేసిందనుకోవాల్సి వస్తుందని అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆరోపించింది.అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని, ఇట్టి జీవోకు సవరణ చేయాలని,ఈ జీవోలో సీనియర్ ఎడిటర్ లు,జర్నలిస్ట్ లు,జర్నలిస్ట్ సంఘాలు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని వడ్డేపల్లి లింగం ఆరోపించారు.గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం నమోదు అయిన అన్ని జర్నలిస్టు సంఘాలకు అక్రెడిషన్ జిల్లా,రాష్ట్ర స్థాయి కమిటీల్లో అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.చిన్న,మధ్య తరహా పత్రికలను,ఎలక్ట్రానిక్ మీడియా,మహిళా జర్నలిస్టులను ఈ జీవో ప్రాతినిధ్యం లేకుండా చేయడం దారుణమని,మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అప్పుడు జీవో రూపొందించిన పెద్దమనుషులే ప్రస్తుతం సవరించిన అక్రెడిషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయాల పేరుతో కొత్త నిబంధనల జపం చేస్తున్నారని,మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ,మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు.తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని,దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మద్దతు ఇస్తూన్నట్లు అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి,జర్నలిస్టులకు ఘర్షణ వాతావరణం సృష్టించి,ప్రభుత్వ పెద్దలను పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి,తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని,ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ అధికారులు పునరాలోచించి తాజా జీవో 1395 ను రద్దు చేయాలని కోరారు.అన్ని జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్న,మధ్య తరహా పత్రికలకు,ఎలక్ట్రాన్ మీడియా,ఫొటో,మహిళా జర్నలిస్టులకు అక్రెడెషన్ కమిటీలో అవకాశం ఇవ్వాలనిఅఖిల భారత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి లింగం డిమాండ్.

# వికలాంగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి



- ఆసరా పింఛన్ దారులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- వికలాంగులను ఓటు బ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రూ. 200ల నుండి 4000ల వరకు పింఛన్ పెంచిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కుతుంది
- వికలాంగుల సమస్యలను పట్టించుకోని రేవంత్ సర్కార్
- వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ఏ రాజకీయ పార్టీ కృషి చేస్త లేదని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య ఆరోపించారు. ఆసరా పెన్షన్ దారులను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల అతిథి గృహంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో వికలాంగులకు రూ. 4016 నుండి రూ. 6000 ల వరకు పెంచుతామని టిపిసిసి ప్రధాన అధ్యక్షుడుగా కొనసాగిన రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పలు వృత్తిదారులకు వారికి వచ్చే పెన్షన్ డబుల్ చేస్తానని టిపిసిసి ప్రధాన అధ్యక్షుడు చెప్పాడని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 10నెలల అనంతరం కూడా ఆసరా పెన్షన్ దారులను మర్చిపోయాడని ఆయన మండిపడ్డారు. డిసెంబర్ 9 నాటికి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన టిపిసిసి ప్రధాన అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచారనే ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు పెన్షన్ దారులకు సుమారు 8వేల కోట్ల రూపాయలు పెన్షన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నిక సమయంలో అన్ని ప్రధాన పార్టీలు వికలాంగులను ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయని వారి హక్కులను నెరవేర్చే ప్రయత్నం చేయట్లేదని ఆయన ధ్వజమెత్తారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నవంబర్ 1 నుండి 16 వరకు జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన సూచించారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు హైదరాబాదులో నవంబర్ 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఆయన స్పష్టం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని నవంబర్ 1 నుండి 26 వరకు రాష్ట్ర ప్రభుత్వం 144 సెక్షన్ అమలు చేయడంలో ఆంతర్యమేమిటని కాల్ల జంగయ్య ప్రశ్నించారు. ఎన్ని ఆటంకాలు నిర్బంధాలు సృష్టించిన నవంబర్ 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో వికలాంగుల రాష్ట్ర పోరాట హక్కుల సమితి ప్రచార కార్యదర్శి చిట్టి రాజు, విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో భాగంగా వీక్లీ పెరేడ్

- క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్, యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు.
- ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు.

**అక్షర విజేత సిద్దిపేట**



శనివారం రోజు సిద్దిపేట పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న ఏ ఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదే శానుసారం ప్రతి వారం వీక్లీ పెరేడ్ నిర్వహిం చడం జరుగుతుందన్నారు,వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉప యోగపడుతుందని, సమయం దొరికిన ప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచి పేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయ వలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవా టు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని సూచించారు. వ్యా యామాన్ని నిత్య జీవితంలోనూ భాగంచేసుకో వాలన్నారు మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, ప్రసాద్, రాజేష్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐలు రోహిత్, వెంకటరమణ, బాలకృష్ణ, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, చంద్రయ్య, కొమురయ్య, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేయర్ మైక్ సెట్ అందజేత



**అక్షర విజేత కృష్ణ**

మండలంలోని కున్సి గ్రామ ప్రాథమిక పాఠశాలకు కున్సి గ్రామ క్రికెట్ అసోసియేషన్ యువకులు ప్రేయర్ మైక్ సెట్ ను అదజేశారు పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచిగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కొరారు విద్యారులు అందరూ సక్రమంగా పాఠశాల వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాటలను ఎప్పటికప్పుడు చదవాలని పలు సూచనలు చేశారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడు విద్యార్థులకు మైక్ సెట్ అందించిన యువకులకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,యువకులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అండర్-19 క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీకి బాలికల కళాశాల విద్యార్థిని




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.హేమలత క్రికెట్ అండర్-19 రాష్ట్ర స్థాయిలో పాల్గొనే జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ విద్యార్థినీ హేమలతను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లా,బాల్కొండ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



జిల్లా, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సిరి సంపదలతో అభివృద్ధి చెందుతూ చల్లగా ఉండాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గోమాతలో అన్ని దేవుళ్ళు ఉన్న నేపథ్యంలో గోపూజ నిర్వహించి దీపావళి సందర్భంగా ఆ విష్ణుమూర్తి లక్ష్మి దేవి మాతను వేడుకున్నారు. వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలోని తన స్వగృహంలో దీపావళి పండుగను పురస్కరించుకొని, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు గురువారం గోపూజ నిర్వహించారు. దంపతులు గోవుల చుట్టూ ప్రదర్శనలు చేసి గోపూజ నిర్వహించి జిల్లా, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా దీపావళి పండుగను సకుటుంబ సపరివారంగా భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు జరిపి దీపావళి పండగ వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. జిల్లా, బాల్కొండ నియోజకవర్గం ప్రజలకు బాల్కొండ ఎమ్మెల్యే దంపతులు ప్రతి ఒక్కరికి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎస్సైని సన్మానించిన గోకారం కాంగ్రెస్ నాయకులు

**అక్షరవిజేత,చారకొండ:**




చారకొండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శంషుద్దీన్ ను గోకారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చారకొండలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,నాయకులకు సహకరించాలని ఎస్సైని కోరారు.సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కొండల్,ఎల్లేటి అశోక్,జమ్ముల నాగేష్,దామర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నుండి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో నవంబర్ 4 నుండి తప్పనిసరిగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వరి ధాన్య సేకరణ, సిఎంఆర్ పై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్.చౌహాన్, ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం సేకరణకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసి దొడ్డు, సన్న బియ్యం రకాలను వేరువేరుగా సేకరించాలని అధికారులకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,నవంబర్ 4వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు త్రాగునీరు, టెంట్లు, గోనె సంచులు, టార్పా లిన్ షీట్ లను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని వేరువేరుగా సేకరించి మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తులను సూచించాలని ఆయన తెలిపారు.కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిప్యూటీ డిఆర్డిఓ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ మండల ప్రజలకు బౌద్ధ దీపావళి శుభాకాంక్షలు



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు, అన్ని వర్గాల ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ ప్రతి కుటుంబానికి బౌద్ధ దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలు భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో, ప్రేమనురాగాలతో బౌద్ధ దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో గల తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించి బౌద్ధ దీపావళి పండుగను జరుపుకోవడం జరిగిందన్నారు. చీకటి అమావాస్య రోజు కావడం వల్ల ప్రతి ఒక్కరు దీపావళి పండుగను పురస్కరించుకుని దీపాలను వెలిగించి బుద్ధునికి ఘన స్వాగతం పరిచిన రోజే బౌద్ధ దీపావళి, ప్రపంచంలో బుద్ధిస్టులు ప్రజలు ఈరోజు దీపాలను వెలిగించి బౌద్ధ దీపావళి పండుగను జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు.

# మన ఊరు - మన బాధ్యత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన బీపీ నాయక్

**అందరం కలిసి గ్రామ పరిశుభ్రతకు ఒకరోజు కేటాయించాలని వినతి.**

**గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయం.**



అక్షర విజేత తల్లాడ:

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో మన ఊరు మన బాధ్యత అనే కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక బృహత్కర కార్యక్రమమని ప్రతి శనివారం మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చిన మేరకు స్థానిక యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మన ఊరు మన బాధ్యత ఆరంభ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇది చాలా ఆనందకర విషయమని అన్నారు. ఇందులో పాల్గొన్నవారు ఒక్కొక్కరు మరో ముగ్గురికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి భాగస్వాములు అయ్యేలా ఛాలెంజ్ చేస్తారని, అవతలివాళ్లు ఆ ఛాలెంజ్ని స్వీకరించి మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో



పాలుపంచుకుంటారని తెలియజేశారు. సేవాలాల్ జండా గద్దె నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు జోడిస్తూ బోనకల్ సెంటర్ వరకు కొనసాగి పేరుకుపోయిన చెత్తను, ముళ్ళ కంపలను, దీపావళి పండుగ తర్వాత ఏర్పడిన చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం మరింత పకడ్బం దీగా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ప్రజానీలయ భవనంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్



పార్టీ కండువ ఒకరికొకరు కప్పి, పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు మాజీ మోర్తాడ్ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్ తెలియజేశారు. గత దశాబ్ద కాలం తర్వాత తెలంగాణ రాష్ట్రం అందించిన సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గత దశాబ్ద కాలం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కొద్దిపాటి తేడాతో ఓటమిపాలైన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ఆధరకుండ, బెదరకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులుగా పట్టు వదలని విక్రమార్కుడిలా, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, ఐక్యతకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకే ఆయన అడుగుజాడల్లో నడవాలని సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో తిరిగి ఆయన అనుమతితో చేరడం జరిగిందన్నారు. తనను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికు, వారి కుటుంబ సభ్యులకు దీపాలు శు భాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు ఆయన బాటలో నడుస్తూ, ఇతర పార్టీలలో నుండి వస్తున్నా వారిని సైతం కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అడుగుజాడల్లో అవినీతి లేని పాలన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా కృషి చేస్తూ, ఆయన పేరు ప్రతిష్టలు మరింత ప్రజల్లో పెరిగేలా కృషి చేయాలనీ కోరారు. బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్



పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే, బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతారని ఆయన తెలిపారు.

# బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచి అగ్రస్థానంలో నిలుపుతా

అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాలను, అన్ని కాలనీలను తెలంగాణ రాష్ట్రంలోనే బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి అగ్రస్థానంలో నిలుపుతానని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి హామీనిచ్చారు. పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ తరలి వెళ్లి, బాల్కొండ నియోజకవర్గంలో పేరుకుపోయిన పలు సమస్యలు సీఎం రేవంత్ రెడ్డికి సవినయంగా వివరించారు. అంతేకాకుండా గత ప్రభుత్వం గెలుపొందేందుకు,లేనిపోని హామీలు ఇవ్వడమే కాకుండ, కొన్ని అభివృద్ధి పనులకు ప్రొసీడింగులు, మరి కొన్ని అభివృద్ధి పనులు ఎన్నికల సమయంలో, ఎన్నికల కోడ్ ను విస్మరిస్తూ అభివృద్ధి



పనులను చేపట్టారని, పార్టీ పనులు సైతం అర్ధాంతరంగా నిలిచిపోయాయని, నిలిచిపోయిన అభివృద్ధి పనులకు సైతం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సీ.ఎం. రేవంత్ వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పుష్కలంగా ఎట్టి పరిస్థితుల్లోనైనా నిధులు మంజూరు చేస్తానని, అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను, అధికారులు వెంటనే ప్రారంభించాలని, అంతేకాకుండా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి విన్నవించిన బాల్కొండ నియోజకవర్గంలోని పేరుకుపోయిన సమస్యలపై, అధికారులు నివేదికలు రూపొందించి, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి అందిస్తే, అభివృద్ధి చేపట్టే పనుల నివేదికను నేరుగా తనకు అందిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలోనే బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి, అభివృద్ధిలో, సంక్షేమ పథకాలలో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల కుమార్ రెడ్డికి తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సైతం సీఎం రేవంత్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలతో పాటు, దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ పై చర్యలు తీసుకోవాలి







అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :

మాక్లూర్ కేజీబీవీలో 6వ తరగతి చదువుతున్న సహస్ర అనే దళిత విద్యార్థినిని, మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ గౌతమి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో డిఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ కె.నాగజ్యోతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ మాక్లూర్ కేజీబీవీలో సోషల్ సీఆర్టీగా పనిచేస్తున్న గౌతమిరెడ్డి తన బంగారు గొలుసు పోయిందని, సహస్ర అనే 6వ తరగతి విద్యార్థినిని నిజామాబాద్ నగరంలోని మాలపల్లిలో గల ఫకీరు దగ్గరికి తీసుకు వెళ్లి మంత్రాలు (అంజనం) చేయించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ భావజాలాన్ని పెంచాల్సిన టీచర్లే, ఇలా మూఢనమ్మకాలను ఆశ్రయించడం దారుణమన్నారు. ఈ ఘటనపై అన్ని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో కథనాలు వచ్చాయన్నారు. అయినప్పటికీ ఈ ఘటనకు ప్రధాన బాధ్యురాలైన సీఆర్టీ గౌతమిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఈ జాప్యానికి ఒక ఉపాధ్యాయ సంఘం నేత, ఎస్ఎస్ఏ అధికారిణిల పైరవీలే కారణమని ఆరోపించారు. తమ విధులు సక్రమంగా నిర్వహించకుండా పైరవీలతో దోషులను కాపాడే కుట్రలు చేస్తే, చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ ఘటనకు బాధ్యులైన టీచర్ గౌతమిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇలాంటి మూఢనమ్మకాలను, అశాస్త్రీయ భావజాలాన్ని, దుర్ఘటనలను నియంత్రించాలని, సైన్సు, శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో తగు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు రమేష్, సతీష్, సాయి, పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్య

అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలో గల హసకొత్తూరు గ్రామానికి చెందిన నేవూరి హనుమాన్లు అనే వృద్ధుడు (65) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతుడు నేవురి హనుమాన్లు భార్య చనిపోవడం వల్ల ఒంటరి జీవితం గడపడంతో మతిస్థిమితం కోల్పోయి, మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది, అదే గ్రామంలో గల పెద్దమ్మ గుడి ఆలయం వద్ద గల పశువుల బర్ల మంద దగ్గర పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుమారుడు నరేందర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



# బిహార్ కూలి శవం తరలించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రూ.25 వేల ఆర్థిక సాయం





**అక్షరవిజేత, పాపన్నపేట**

క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకున్న బిహార్ కూలి శవాన్ని సొంత గ్రామానికి తరలించేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బిహార్ రాష్ట్రం, మధ్య పూర్ జిల్లా, పార్వతీ పూర్ గ్రామానికి చెందిన ముఖేష్ (38) కూలీ పనుల నిమిత్తం పాపన్నపేట మండలం డాఖ్యాతాండకు వచ్చారు. అక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ముఖేష్ పని చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం బీహార్ లో ఉన్న భార్యతో సెల్ ఫోన్ లో మాట్లాడుతుండగా, మాట మాట పెరిగి తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. వెంటనే అక్కడి నుండి పరిగెత్తి సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడు. తోటి వారు వెళ్లేసరికి ముఖేష్ మరణించారు. చేతిలో చిల్లి గవ్వా లేని సహచరులు శవాన్ని అతని కుటుంబీకులకు ఎలా అప్పజెప్పాలో తెలియక సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాము, హీరాలాల్, ప్రేమ్, ఖలీల్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు విషయాన్ని తెలిపారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ ముకేశ్ శవాన్ని బీహార్ లోని స్వగ్రామానికి తరలించేందుకు రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు ముఖేష్ కు భార్య, నలుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో అన్ని విభాగాల అధికారులు

**అక్షర విజేత సిద్దిపేట**

పట్టణంలో పుర ప్రజలకు ఎలాంటి పురపాలక సంబంధిత సమస్యలు ఉన్నట్లయిన సమస్యలు పరిష్కరించుటకు సంబంధిత అధికారులు , సిబ్బంది సిద్ధంగా ఉన్నారని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. పురపాలక సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే క్రింద తెలిపిన సంబంధిత అధికారులకు గాని సిబ్బంది కి గాని తెలియచేయగలరన్నారు. మరియు పురపాలక సంబంధిత ఎలాంటి అనుమతులు కానీ, ధ్రువ పత్రాలు గాని అవసరం ఉన్నవారు పురపాలక సంఘం లోని పౌర సరఫరా కేంద్రంలో అందచేసి పురపాలక సేవలను సత్వరంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారిశుద్ధ్య విభాగం

పట్టణంలో పారిశుద్ధ్య పరమైన సమస్యలు అనగా మురికి కాలువలలో సిల్ట్,చెత్త తొలగింపు, రోడ్ల వైపున మరియు వీధులలో చెత్త మరియు పిచ్చి మొక్కలు తొలగింపు,ఇంటింటి చెత్త సేకరణ వాహనం సంబంధించి ఇతరత్రా పారిశుద్ధ్య సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ కి గాని జవాన్ కి గాని సమస్య తెలపగలరన్నారు. ఎన్.వనిత సానిటరీ ఇన్స్పెక్టర్ సెల్ నంబర్ 9133981100, సంబంధిత వార్డు నంబర్ లు: 01,15,16,17,29,30,31,32,33,34,35 ,36,37,38,39,43పైన తెలిపిన సానిటరీ ఇన్స్పెక్టర్ పరిధిలో విధులు నిర్వహించే జవాన్ ల పేర్లు,ఫోన్ నంబర్ లు,వార్డు ల వివరాలు గ్యదరి యాదగిరి 9948936378, సంబంధిత వార్డు నంబర్ లు 15,29,30,31 చెల్ల రవి 8309332436, సంబంధిత వార్డు నంబర్ లు 32,33,43,34,35 గుండి శేఖర్ 9182903722, సంబంధిత వార్డు నంబర్ 17 గొలుసుల హనుమంత్ 8328690090, సంబంధిత వార్డు నంబర్ లు 37,39. గ్యదారి పుల్లయ్య 8919080728, సంబంధిత వార్డు నంబర్ లు 36,38. మెర్గు మల్లేశం 9347908393, సంబంధిత వార్డు నంబర్ లు 6, 6-కే సి 25,26,27,1,16.తల్ల లక్ష్మీనారాయణ 9652686067, సంబంధిత వార్డు నంబర్ లు 28,41,42. కే సతీష్ కుమార్. సానిటరీ ఇన్స్పెక్టర్, 9505507255, సంబంధిత వార్డు నంబర్ లు: 2, 2 బి హెచ్ కె, 3, 4, 5, 18 ,19, 20, 21, 22, 23, 24,40.పైన తెలిపిన సానిటరీ ఇన్స్పెక్టర్ పరిధిలో విధులు నిర్వహించే జవాన్ ల పేర్లు,ఫోన్ నంబర్ లు,వార్డు ల వివరాలు మంచిల్ల రాజు 9666559071, సంబంధిత వార్డు నంబర్ లు 2, 2 బి హెచ్ కే,3.గుండి శేఖర్ 9182903722, సంబంధిత వార్డు నంబర్ లు 18,19,20,21 పెరిక భాను శివ 9989070622, సంబంధిత వార్డు నంబర్ లు 4,5,22.మధు 9951360169), సంబంధిత వార్డు నంబర్ లు 23,24,40 టోటల్ టౌన్ నైట్ శానిటేషన్ సింది రాజేష్ 9866503141, పోతుల శంకర్ 9292903036 కే.మాధవి సానిటరీ ఇన్స్పెక్టర్ 8125634720.సంబంధిత వార్డు నంబర్ లు:- 7,8,9,10,11,12,13,14.పైన తెలిపిన సానిటరీ ఇన్స్పెక్టర్ పరిధిలో విధులు నిర్వహించే జవాన్ ల పేర్లు,ఫోన్ నంబర్ లు,వార్డు ల వివరాలు గౌట్ సాయి కుమార్ 8374131819, సంబంధిత వార్డు నంబర్ లు 7,8,9 గ్యాదరి బాల్ నర్సయ్య 7731063344), సంబంధిత వార్డు నంబర్ లు 10, 11, 12. కెమ్మసరం నవీన్ 7989535094, సంబంధిత వార్డు నంబర్ లు 13,14 టౌన్ ప్లానింగ్ పట్టణంలో నూతన గృహ నిర్మాణం జరుపుతున్న వారు అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు మరియు టౌన్ ప్లానింగ్ సంబంధిత సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లు అయితే క్రింద తెలిపిన అధికారులకు గాని సిబ్బందికి గాని తెలియపరచాలన్నారు.

నస్రీన్ భాను టి పి ఓ 8106099066. దేవరాజు టి పి 7660005034. స్రవంతి టి పి ఎస్ 9121920407చైన్ మెన్ ల వివరాలు మరియు వార్డుల,సెల్ నంబర్ ల వివరాలు ఎమ్.రాజు 9030000774 - సంబంధిత వార్డు నంబర్ లు 7,8,9,10,11,12,13,14. పి.మల్లేష్ 8886747213 సంబంధిత వార్డు నంబర్ లు 2,3,18,19,20,21 జి రాజేష్ 9704614155-సంబంధిత వార్డు నంబర్ లు 1, 16, 17, 34, 35,36,37. వి రమేష్ 9959277803 సంబంధిత వార్డు నంబర్ లు 6 ,25 ,26 ,27 ,28 ,41 . కే.కనకరాజు 9550507317సంబంధిత వార్డు నంబర్ లు 15, 29, 30, 31,32,33. సిహెచ్.రాజశేఖర్ 9676275832 సంబంధిత వార్డు నంబర్ లు 4,5,22,23,24,40.డి.సంపత్ 7995100256 సంబంధిత వార్డు నంబర్ లు 38,39, 42,43 రెవెన్యూ విభాగం పట్టణంలోని ఇంటి పన్ను లేదా నీటి పన్ను చెల్లింపునకు గాని, నూతన గృహాలకు ఇంటి నంబర్ , ఇంటి నంబర్ లేదా పేరు సవరణ, పేరు మార్పిడి మ్యూటేశన్ వంటి సేవలకై క్రింద తెలిపిన అధికారులకు మరియు సిబ్బందికి తెలియచేయాలన్నారు. బి.శ్రీకాంత్ ఆర్ ఓ 9059463462 బాలకృష్ణ యు డి ఆర్ ఐ 9505507249. జి.భరతి ఆర్ ఐ 9505507251. అజ్మాత్ అలి ఆర్ ఐ 9985215668 ఇంటి పన్ను చెల్లింపు చేయుటకై సంప్రదించాల్సిన బిల్ కలెక్టర్ వివరాలు.

జి నరేందర్ 8374 755948 ఎలెక్షన్ వార్డ్ నంబర్ 17,36. ఆర్. నర్సింలు 9959 419358, ఎలక్షన్ వార్డ్ నంబర్ 19,20,35,37,38. ఆర్. చంద్రశేఖర్ 9959526010,ఎలక్షన్ వార్డ్ నంబర్ 16, 31, 32, 33,34,40,43. ఆర్.రాజు 9959858 589.ఎలక్షన్ వార్డ్ నంబర్-23,24,25,39,40. ఎం.శ్రీకాంత్ 8686866586, ఎలక్షన్ వార్డ్ నంబర్ 26. ఎమ్.ఎల్లం 9704848 675, ఎలక్షన్ వార్డ్ నంబర్1,14,15. కే కనకయ్య 9959008069. ఎలక్షన్ వార్డ్ నంబర్ 12,13. బి.శేఖర్9705905654, ఎలక్షన్ వార్డ్ నంబర్ 6,7,15. పి.గణేష్ 9948520804, ఎలక్షన్ వార్డ్ నంబర్ 5,7. పి. రాములు.8340021891,ఎలక్షన్ వార్డ్ నంబర్ 3,4.

బి.నరేష్ 9866650580, ఎలక్షన్ వార్డ్ నంబర్3,4,22. పి.శ్రీనివాస్9392646822 ఎలక్షన్ వార్డ్ నంబర్ 2,3,15 నీటి పన్ను చెల్లింపు చేయుటకై సంప్రదించాల్సిన బిల్ కలెక్టర్ వివరాలు. బి.బాలయ్య 9963089949,ఎలక్షన్ వార్డ్ నంబర్ 2,17,18,36. డి రామకృష్ణ.8897974555,ఎలక్షన్ వార్డ్ నంబర్ 19,20,35, 37,38. డి.ప్రసాద్ 898555 9496, ఎలక్షన్ వార్డ్ నంబర్ 16,31,32,33,34,40,43. కే.రాజేశ్వరి 9949 226827, ఎలక్షన్ వార్డ్ నంబర్-23,24,25,39,40. ఎండి. షాబుద్దీన్9010909168, ఎలక్షన్ వార్డ్ నంబర్ 26 . పి.నాగరాజు9963487896 ఎలక్షన్ వార్డ్ నంబర్ 14,15.

కె.రావికాంత్6305754745,ఎలక్షన్ వార్డ్ నంబర్ 12,13. డి.మల్లేశం 8520861119,ఎలక్షన్ వార్డ్ నంబర్ 6,7,15. ఎస్.రాములు 8374130020, ఎలక్షన్ వార్డ్ నంబర్ 5,7. కే వేణు కుమార్.9030530730.ఎలక్షన్ వార్డ్ నంబర్ 3,4. జై.శ్రీను 9848763256, ఎలక్షన్ వార్డ్ నంబర్ 3,4,22. జి.బాలరాజు 9989567321, ఎలక్షన్ వార్డ్ నంబర్ 15ఇంజనీరింగ్ విభాగం.పట్టణంలో ఉన్నటువంటి నివాసితులకు వీధి విద్యుత్ దీపాల సమస్యలు, మంచి నీటి సరఫరా సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి సమస్యలు ఉన్నట్టయితే క్రింద తెలిపిన అధికారులకు మరియు సిబ్బందికి సమాచారం అందించాలాన్నారు. పి.ప్రేరణ డి ఈ ఈ 9505507242.పృథ్వి ఎఈఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి సమస్యలు 9505507247 .శ్రీనాథ్ ఏ ఈ ఈ



9505507247.రంగారెడ్డి సూపర్ వైజర్- మంచి నీటి సరఫరా సమస్యలు 7660005036.ముజైడ్ వీధి విద్యుత్ దీపాల సూపర్ వైజర్ వీధి విద్యుత్ దీపాల సమస్యలు 9885599905.వనమహోత్సవం దిలీప్ రెడ్డి ఎలక్షన్ వార్డ్ నంబర్ 9494819186 పట్టణంలో ఎక్కడైనా చెట్లు ఏపుగా పెరిగిన సమస్యలు ఉన్నట్లయితే మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పట్టణంలో ప్లాస్టిక్ నిషేదన ఉన్నందున అన్ని వార్డులలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ లను సద్వినియోగం చేసుకొనుటకు మరియు వివిధ మహిళా రుణాలు,విశ్వ కర్మ ఇతరత్రా సేవలకై క్రింద తెలిపిన అధికారులకు సమాచారం అందించగలరు. సాయి కృష్ణ టి ఎం సి 9701385609. రమ్య సి ఓ 7981642867 అండ్ జ్యోతి సీ వో 7660010802జననం మరణ ధ్రువపత్రాలు.భారతి ఎస్ ఆర్ అసిస్టెంట్

9505507251 ట్రేడ్ లైసెన్స్ శ్రీకాంత్ 8106961888 పట్టణంలో నూతన గృహ నిర్మాణ దారులు అనుమతుల కొరకు పురపాలక సంఘంలోని పౌరసరఫరా సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకునే వారు రెసిడెన్షియల్ నిర్మాణం కొరకు అనుమతులు తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టవద్దని అనుమతులకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అలాగే ఇంటి నంబర్ దరఖాస్తు చేసే సమయంలో సైతం రెసిడెన్షియల్ కింద ఇంటి నంబర్ తీసుకుని కమర్షియల్ శటర్ లు ఉన్నట్లయితే రెవెన్యూ లాస్ గా భావించి రీ అసెస్మెంట్ చేయటం జరుగుతుందన్నారు.

పుర ప్రజలంతా కూడా ఇంటి పన్ను, నీటి పన్ను మరియు వాణిజ్య వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో చెల్లించి అపార రుసుము బారిన పడవద్దని తెలిపారు. అధికారులు విధులలో భాగంగా ఉదయం నుండి పట్టణంలో పర్యటిస్తుంటారు అందువలన అధికారులను సంప్రదించుటకై మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ప్రజలు కార్యాలయానికి సంప్రదించగలరన్నారు.

# పేకాట స్థావరాలపై దాడులు పలువురి అరెస్ట్

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ శివారు నందు పేకాట ఆడుతున్న స్థావరంపై మోర్తాడ్ మండల ఎస్సై విక్రమ్, పోలీస్ సిబ్బందితో దాడి చేసి, మోర్తాడ్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొనివారి వద్ద నుండి 10వేల 180 రూపాయలను, మోర్తాడ్ మండలంలోని దోన్ పాల్ గ్రామ శివారులో గల పేకాట ఆడుతున్న స్థావరంపై దాడులు చేసి ఐదుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి 19,280 రూపాయలు, మోర్తాడ్ మరో శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న ప్రాంతంపై ఎస్సై పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి 5,220 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి పట్టుకున్న డబ్బులు జప్తు చేసి, పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా పేకాట ఆడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎవరైనా ఎక్కడైనా ఎంతటి వారైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని, పేకాట ఆడుతున్న వారి సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, వారికి రివార్డులను సైతం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ దీపావళి కార్యక్రమం

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పురపాలక సంఘం ఆవరణలో తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ గౌతమ్, పిఎంఓ ఆఫీస్ తెలంగాణ సిడిఎంఏ ఆదేశాల మేరకు స్వచ్ఛ దీపావళి శుభ్ దీపావళి 2024 లో భాగంగా చేతితో చేసినటువంటి మట్టి దీపాలు, గొల్లపల్లి భోజన్న అన్నదమ్ములు తయారు చేసి చూపించడం జరిగింది. అలాగే బోదిరే గల్లీలో ఉన్నటివంటి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు చిత్తు పేపర్లతో చేసినటువంటి పరికరాలు చేయడం జరిగింది. వివిధ రకాల దీపావళి పరికరాలను విద్యార్థిని, విద్యార్థులు తయారు చేయడంపట్ల, అధికారులు విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ప్రిన్సిపాల్ మురళి, హరీష్, కౌన్సిలర్స్ బోదిరే నర్సయ్య, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ముచ్కూర్ సొసైటీ ఆధ్వర్యంలో ముచ్కూర్, పిప్రి, బాసన్నపల్లి, పల్లికొండ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నరసయ్య పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆయన చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ముచ్కూర్ పిఎసిఎస్ చైర్మన్ దేవేందర్, వైస్ చైర్మన్ గంగారెడ్డి, వివిధ గ్రామాల సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిని కర్ణకర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి యువసేన అధర్వంలో మృతుని కుటుంబ సభ్యుల ను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు, క్రాంతికుమార్, లక్ష్మణ్,కమలాకర్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా సాయిబాబా

**అక్షరవిజేత,పాపన్నపేట**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వడ్ల సాయిబాబా ఎన్నికయ్యారు. మెదక్ జిల్లా పాపన్న పేట మండలం కొత్తలింగాయపల్లి గ్రామానికి చెందిన సాయిబాబా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాల్లో పాల్గొని, అనేక ధూంధాం సభల్లో తను గోచి గొంగడి వేసి తనదైన శైలిలో ఆటపాటలతో అలరించి ప్రజల్లో గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు, గాయకుడు సాయిబాబా. ఇటీవల స్వర్గస్తులైన కీర్తిశేషులు ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డికి సన్నిహితంగా ఉంటూ ఆయన వెంట అనేక ఉద్యమాల్లో పాల్గొంటు, ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమ నాయకుడు సాయిబాబా. ఉద్యమ పోరాటంలో చురుకుగా పాల్గొన్న ఆయనను గుర్తించి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియామకం చేశారు. సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో నేను నాయకునిగా నా మీద నమ్మకంతో నన్ను రాష్ట్ర కమిటీలో నియామకం చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం జరిగే విధంగా తెలంగాణ ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం, తెలంగాణ ఉద్యమ ఫోరం కమిటీ నిర్ణయం ప్రకారం తెలంగాణ ఉద్యమ కారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన ఫోరం పెద్దలందరికి, తోటి ఉద్యమకారుల అందరికి సాయిబాబా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సునీల్ యువసేన సీనియర్ నాయకులు జక్కం అశోక్ – లక్ష్మి ల పెళ్లిరోజు సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వారిని ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. జక్కం అశోక్ – లక్ష్మీ పెళ్లి రోజు దినోత్సవం కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అర్గుల్ రమేష్, కడపటి రాజేశ్వర్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, పలువురు దళిత సంఘ కాంగ్రెస్ నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జక్కం అశోక్ – లక్ష్మీల పెళ్లిరోజు సందర్భంగా భారీ కేకు కట్ చేసి స్వీట్లు తినిపించి, పెళ్లిరోజు వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆరోగ్యశ్రీలో ఉచితంగానే చికిత్సలు చేయిస్తున్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన బాదనపల్లి సాయన్న బ్రెయిన్ స్ట్రోక్, పెరాలిసిస్ వ్యాధితో బాధపడుతున్న బాదనపల్లి సాయన్నను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో, వీడియో తయారుచేసి ఫేస్బుక్లో పెట్టి ఆదుకోవా లంటూ ప్రచారంకై వీడియో వైరల్ అవుతుంది. అంతేకాకుండా ఈ వీడియోను సైతం బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టి తీసుకెళ్లారు. వీడియోను చూసిన వెంటనే, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి, నిమ్స్ ఆస్పత్రికి తరలివెళ్లి, అనారోగ్యానికి గురైన వ్యక్తిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని మనోధర్యాన్ని అందించారు. అంతేకాకుండా నిమ్స్ ఆస్పత్రి వైద్యులతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా చర్చించి, నాగంపేటకు చెందిన బాదనపల్లి సాయన్నకు సోకినబ్రెయిన్ స్ట్రోక్, పెరాలిసిస్ ఆరోగ్యశ్రీలో చేర్పించి, మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, పూర్తిగా కోలుకునేలా వైద్యులు చికిత్సలు చేపట్టాలని, నిమ్స్ ఆస్పత్రి వైద్యులతో చర్చించారు. దీంతో నాగంపేట గ్రామానికి చెందిన బాదనపల్లి సాయన్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్వేలపై అవగాహన కల్పించిన భీంగల్ ఎంపీడీఓ



**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల ప్రజా పరిషత్ భీంగల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ సర్వే ఏ విధంగా నిర్వహించాలో సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు దిశా నిర్దేశం చేసినారు. సర్వే నిర్వహించినప్పుడు ఎన్యుమరేటర్లు, కుటుంబాలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇచ్చిన సమాచారాన్ని గోప్యతను పాటించాలని సూచించారు. గ్రామస్థులకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపినారు. నవంబర్ 1 నుండి 3 వరకు ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాక్ లో గల కుటుంబాలను గుర్తించి ఇండ్ల జాబితా తయారు చేసుకొని స్టిక్కర్లను అతికించడం తర్వాత ఈ నెల 6 నుండి 18 వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షబ్బీర్, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ, ఎంపీఓ సయ్యద్ జావిద్ అలీ హాజరైనారు. శేఖర్, రవీందర్, రఘువన్ ఉపాధ్యాయులు ఇట్టి సర్వేపై శిక్షణను ఇచ్చారు. భీంగల్ మండలంలో సూపర్వైజర్లు 16, ఎన్యుమరేటర్లు 124, మున్సిపాలిటీలో సూపర్వైజర్లు 3, ఎన్యుమరేటర్లు 42 మంది శిక్షలో పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**అక్షర విజేత సిద్దిపేట**



శనివారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024–25 కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ గూర్చి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్. చౌహాన్ మరియు ఇతర ఉన్నత అధికారుల తో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానివి సైతం ప్రారంభించి కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి ఉంచాలి. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని వచ్చిన ధాన్యం వచ్చినట్లు ధింపుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అనంతరం సమగ్ర ఇంటింటా సర్వే గుర్చి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సూల్తానియా అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో సర్వే నిర్వహించేందుకు సిబ్బంది శిక్షణ, జిల్లా యంత్రాంగం సర్వేకు ఎలా సన్నద్ధమవుతుందో తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగ రాజమ్మ, గజ్వేల్ హుస్నాబాద్ అర్డిఓలు చంద్రకళ, రామ్మూర్తి, చీఫ్ ప్లానింగ్ అధికారి దశరథ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనుజ, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత

### డీసీసి అధ్యక్షులు టి. రామ్మోహన్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే (బీసీ కుల గణన ) అంశం పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా శాసనమండలి విప్ ఎమ్మెల్సీ పట్నం.మహేందర్ రెడ్డి తాండూర్ శాసనసభ్యులు బుయ్యని. మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి హాజరు కాగా బీసీ డిక్లరేషన్ అంశం పై సుదీర్ఘ చర్చ జరిగింది.ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉదయ్పూర్ డిక్లరేషన్ లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రతి జిల్లా లో సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ లా సమస్యలపై చర్చించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారనీ అన్నారు. అదేవిధంగా అతిత్వరలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మరొక సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ఆ సమావేశంలో బీసీ లలో ఉన్న అన్నీ ఉప కులాలు, వారి సమస్యలు లిఖితపూర్వకంగా ఇచ్చే అవకాశాలు ఆ సమావేశంలో ఉంటాయనీ ఈ సందర్భంగా తెలియాచేశారు. బీసీల కుల గణన చేపట్టిన ఏకైక రాష్ట్రము తెలంగాణ అని ముఖ్య మంత్రికి బీసీ లపై ఉండే చిత్తశుద్ధినీ తెలంగాణ ప్రజలు గమనింస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభరాణి, అదేవిదంగా సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషన్ నాయక్, మహిపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రఘువీర్ రెడ్డి, ధార సింగ్,అనంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, ఉత్తమ్ చంద్, రవి గౌడ్, హన్మంత్ ముదిరాజ్, పరుశరామ్ రెడ్డి,లాల్ కృష్ణ,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్, రాజ్ శేఖర్ రెడ్డి, జాఫర్, ముతహర్ షరీఫ్, అశోక్, ఆంజనేయులు, సురేందర్ ముదిరాజ్, సతీష్ రెడ్డి, పల్లవి, రహీం, విజయ్ కుమార్, యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు, ధర్పల్లి మండ లం ఎల్లారెడ్డిపల్లిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలిం చారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లో వెంటదివెంట వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొత్తగా ట్యాబ్ లు కేటాయించబడిన కేంద్రాల నిర్వాహకులు తక్షణమే డివైస్ మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు. ఎలాంటి గందం గోళం, పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవా లని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు



ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం అంబదాస్ రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటి గంట అనంతరం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటదివెంట ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఈఓ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# అపరిశుద్ధ్యానికి చిరునామాగా ఆంధ్ర ఊటీ అరకులోయ..



**పారిశుద్ధ్య సిబ్బంది కొరతతో పేరుకుపోతున్న చెత్తాచెదారం.**

**- ఒకటే చెత్త వాహనంతో అగచాట్లు పడుతున్న ప్రజలు**

అక్షర విజేత అరకులోయ

ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకు లోయ అపరిశుద్ధ్యనికి చిరునామాగామారి పర్యాటకులను వెక్కిరిస్తుంది. పెదలబుడు.మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే అందాల అరకులోయ పట్టణాన్ని నిత్యం సుందరీ కరణంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పంచాయితీ నిర్వాహకులపైనే ఉంది. అయితే పెదలబుడు మేజర్ పంచాయతీలో పరిశుద్య సిబ్బంది కొరత వలన పట్టణంలోని అనేక ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోతుంది. అంతేకాకుండా అరకులోయ పట్టణ ప్రాంతం మొత్తానికి ఒకటే చెత్త వాహనం ఉండడం వలన సకాలంలో చెత్త డంపింగ్ చేయలేక పలు వీధులలో చెత్తాచెదారం కుప్పలతెప్పలగా దర్శనమిస్తుంది.అరకులోయ పర్యాటక ప్రాంతంలో ప్రదాన రహదారితో పాటు అనేక వీధులు ముఖ్య కూడళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఇతర వాణిజ్య సంస్థలు ఉన్నాయి.ఆయా ప్రాంతాలలో ప్రతిరోజు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలంటే ప్రస్తుతం ఉన్న పారిశుద్ధ్య సిబ్బంది సరిపోరు.అలాగే ఇప్పుడు ఉన్న ఒకే ఒక చెత్త వాహనం కూడా పూర్తిస్థాయిలో చెత్తాచెదారాన్ని డంపింగ్ చేయలేదు.ఒక అందమైన ప్రాంతాన్ని అందవిహీనంగా చూడలేమని అరకులోయ అందాల వీక్షణకు వచ్చే పర్యాటకులతో పాటు స్థానికులు అంటున్నారు.పర్యాటక ప్రాంతంగా అరకులోయకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పెదలబుడు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బంది కొరత,మరో చెత్త వాహన అవసరాన్ని గుర్తించి జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, మరో చెత్త వాహనాన్ని ఏర్పాటు చేయాలని అపరిశుద్ధ్యనికి స్వస్తి పలికి ఆంధ్ర ఊటీని అందంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు పర్యటకును విద్యార్థి చేస్తున్నారు.



# జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి!

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్!!**

అక్షర విజేత ,శివంపేట.



మెదక్ జిల్లా గ్రంధాలయ సమస్త చైర్మన్ గా చిలుమూల సువాసన రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమించడం జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో 04-11-2024. ఉదయం 11:00 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్ తెలిపారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్ విజ్ఞప్తి చేశారు.

# గోల్డ్ మెడల్, ద్వితీయ స్థానం సాధించిన పోచంపాడు బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని పోచంపాడు గ్రామ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు శశాంక్ అనే విద్యార్థి గోల్డ్ మెడల్, గురు కిరణ్ క్రికెట్లో ద్వితీయ స్థానం సాధించారని బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కే.సురేందర్ తెలిపారు. ఇండియన్ పసిఫిక్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని అమర్నాథ్ క్రికెట్ గ్రౌండ్ లో నేషనల్ సెవెంత్ ఫెడరేషన్ కప్-2024 క్రీడలు నిర్వహించగా, అందులో తెలంగాణ నుండి పోచంపాడు గ్రామంలో గల బాలురగురుకుల కళాశాలకు చెందిన పి.గురు కిరణ్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని క్రికెట్ క్రీడలలోద్వితీయ స్థానం సాధించారని, ఇదే కళా శాలకు చెందిన ఆర్.శశాంక్ ఎంపీసీ విద్యార్థి 200, మీటర్ల రన్నింగ్ లో రాణించి గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపాల్ కె.సురేందర్ తెలిపారు. క్రీడలలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి, జిల్లాకు, మండలానికి, పోచంపాడులో గల ప్రభుత్వ బాలుర గురుకుల కళాశాలకు, తమ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చారని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం కొనియాడారు. క్రీడలలో రాణించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగా సమగ్ర కులగణన

**-రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :

అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగా సమగ్ర కుల గణనా చేపట్టడం జరుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన అనేది అన్ని వర్గాల ప్రజలకు మంచి జగడానికే అని, కుల గణన జరిగితే కులంలో ఎందరు ఉన్నారో, ఎవరికి ఏ విధంగా న్యాయం చేయగలమో అనే ఉద్దేశం తో ఈ కార్యక్రమ చేపట్టడం జరిగిందని అన్నారు. కుల సర్వే చేయించడం వల్ల కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితి, ఉపాధి ఎలా అనే విషయాలు పరిగణనలోకి వస్తాయని,అందుకే దీనిని సమగ్ర కుటుంబ కుల సర్వేగా చేపట్టడం జరిగిందని,ఇది ఎన్నికలకు ముందే తీర్మానించడం జరిగిందని,ఎన్నికల్లో గెలిచిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని,అదేవిధంగా కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమం అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.పూర్తిగా ఉపకులల వారీగా జాబితా ప్రభుత్వాల వద్ద లేదని,బిజెపి వాళ్ళు సామాజిక న్యాయం చేస్తామని చెప్తున్నారు,



కానీ కులగణన చేయలేదని,పేదలకు న్యాయం జరగాలన్న, ఉపాధి కావాలన్నా ఆర్థికంగా ఎదగలన్న ఒక నిర్దిష్ట జాబితా వుండాలని,దాని కోసమే కుల గణన అనేది ముఖ్యమని ఆయన అన్నారు. తెలంగాణ లో కులగనన చేసి అందరికీ న్యాయం అందించి దేశానికి ఆదర్శంగా నిలబడమే ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. కావున అందరూ దీనిలో పాల్గొనాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమగ్ర సర్వేలో మన జిల్లాలో గ్రామ పంచాయితీ సెక్రటరీ లు,ఆశావర్కర్లు,ఉపాధ్యాయులు ఉన్నారని, వారు జావుగా సర్వే నిర్వహించడానికి కాంగ్రెస్ కార్యకర్తలుగా వారి వెంటవుండి వారికి సహకరించాలని, సమగ్ర సర్వే అనేది విజయవంతంగా పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు సర్వే పూర్తి అవ్వాలనే అజెండాతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఈ ప్రాతిపదికన జనాభాను బట్టి రిజర్వేషన్ నిర్ణయించవచ్చని, ఇది ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతో తీసుకోవడం జరుగుతుందన్నారు. 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 500 లకే గ్యాస్ సిలిండర్, వేల ఉద్యోగాల భర్తీ ఎన్ని కార్యక్రమాలు అమలు చేశామని ఆయన అన్నారు. లిక్కర్ కు, డ్రగ్స్ కు భూముల ఆక్రమణకు సూత్ర దారులుగా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం వుందని, కేసీఆర్ కుటుంబం అబద్ధాలు ఆడటంలో ముందుంటదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి బిసి కమిషన్ ఏర్పాటు చేశారని, బిసి లకు వున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బిజెపి నాయకులు చెప్పిన పసుపు బోర్డు ఎక్కడ వుందని,స్మార్ట్ సిటీ ఎక్కడ వుందని ప్రశ్నించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అనేది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొని సక్రమంగా పూర్తి అయ్యే విధంగా దిశా నిర్దేశం కూలగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని, కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులందరికీ న్యాయం జరుగుతుందని, అందరూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రధాని మోడీ ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు మాట్లాడుతున్నాడని, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని మాట్లాడుతున్నాడని, కానీ తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, చేయడానికి అని, కావున మండల అధ్యక్షులు, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, ప్రభుత్వాధికారులు తమ ప్రాంతంలో కుల సర్వే చేసే సమయంలో వారి వెంట ఉంటూ ప్రతి ఒక్క కుటుంబం సర్వే అయ్యే విధంగా ఏ కుటుంబం కూడా తప్పకుండా సర్వే చేయించడం తమ బాధ్యతగా తీసుకొని పనిచేయాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా పేద ప్రజలకు అణగారిన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ కలెక్టర్, ప్రభుత్వ సిబ్బంది పూర్తిగా తమ పనులను నిర్వహిస్తారనీ అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం అయినందున అందరూ పాల్గొనాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంస్ చైర్మన్ తర చంద్,డిసిసిబి వైస్ చైర్మన్ చంద్ర శేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామార్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణురాజ్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్, కార్పొరేటర్ రోహిత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎక్స్ గ్రేసియా అందజేత



అక్షర విజేత, నందిపేట్ :

నందిపేట్ మండల్ జోరుపూర్ గ్రామంలో ఆరు నెలల క్రితం దుబాయ్ లో మరణించిన మచ్చర్ల బోజన్నకు సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గల్ఫ్ లో మరణించిన వారికి ఎక్స్ గ్రేసియా 5లక్షల రూపాయలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో 36 మంది గల్ఫ్ లో చనిపోయారు. అందులో 11 మందికి ఆర్మూర్ అసెంబ్లీలో ఎక్స్ గ్రేసియా మంజూరు అయింది. అందులో భాగంగా ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నందిపేట్ మండలం జోరుపూర్ గ్రామానికి చెందిన మచ్చర్ల బోజన్న సతీమణి మచ్చర్ల లక్ష్మి కి ఎక్స్ గ్రేసియా మంజూరీ పత్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుక్కన్న, దమ్మాయి శ్రీను, కదిర్, ప్రభుదాస్, కంతం చిన్నయ్య, మన్నె సాగర్, ఎడ్డీగారి నిఖిల్, మేర శ్రీను, సాయి కుమార్, జోర్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ ను కలిసిన డాక్టర్ల బృందం



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా డిఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పల్వాన్ కుమార్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ సత్య ప్రకాష్. ఈ సందర్భంగా పల్వాన్ కుమార్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు వారితో పాటు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు, దీన స్థితిని పట్టించుకునే నాధుడు ఎవరు

అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతులు పడుతున్న కష్టాలు, రైతులు పడుతున్న దీన స్థితిని చూసినవారు ప్రతి ఒక్కరూ కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, విద్యుత్ అధికారులలో మాత్రం మార్పు కనిపించకపోవడం కొత్తపల్లి గ్రామస్తులు పడుతున్న కష్టాలు, దీన స్థితినిదర్శనంగా నిలిచిందని స్థానికులు, మండల రైతులు వాపోతున్నారు. కొత్తపల్లి రైతుల కష్టాలు దీనస్థితి పట్టించుకునే నాధులు ఎవరని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా, పంట పొలాల్లో, తోటలలో విద్యుత్ అధికారులు తమ స్వలాభం కోసం, రైతుల పంట పొలాల్లో, తోటలలో రెండు లేదా మూడు కిలోమీటర్ల దూరంలో ట్రాన్స్ఫార్మర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అది ఇప్పుడు, గతంలోనూ రైతులకు శాపంగా మారింది. రైతుల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే ఎడ్ల బండిని కట్టి, ఎడ్ల బండిలో కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను ఎక్కించి, 20 నుండి 30 మంది రైతులు ఎడ్లబండికి తాళ్లు కట్టి లాక్కుంటూ తోటలలోని నుండి పంట పొలాల్లో నుండి రోడ్డుమీదకు తీసుకువస్తున్నారు. ఇది గత ప్రభుత్వ కాలం నుండి రైతులు ఈ అష్ట కష్టాలు పడుతూ తమ పంట పొలాల్లో, తోటలలో పంటలు నష్టపోయినప్పటికీ రైతులు చేసేదేమీ లేక కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను, మరమ్మత్తుల కోసం రోడ్డుపై రెండు కిలోమీటర్ల



వరకు నాన కష్టాలు పడుతూ తీసుకొస్తున్నారు. అయినప్పటికీ రైతులు నాన్న కష్టాలు పడుతున్న, పంటలు నచ్చిపోతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ప్రత్యేకత చోరవ తీసుకొని, జిల్లా సంబంధిత విద్యుత్ అధికారులు సైతం ప్రత్యేక చొరవ తీసుకొని, రెండు మూడు కిలోమీటర్ల లోపల ఉన్న రైతుల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను బిగించి సౌకర్యాలు కల్పించాలని, రైతుల కష్టాలను తొలగించాలని స్థానిక రైతులు, మండల రైతులు కోరుతున్నారు. ఏది ఏమైనా రైతులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని, అతి దూరంలో ఉన్న రైతుల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం జిల్లా అధికారులపైనే ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ట్రాన్స్ఫార్మర్లను రోడ్డుపై ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించాలని సర్వత్ర రైతులు కోరుతున్నారు.

# వివిధ రకాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

అక్షర విజేత సిద్దిపేట

శనివారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ సీతక్క అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన పనులు త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులను మార్చి 2025 లోపు ఖర్చు చేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ 17 రకాల వ్యాపార యూనిట్ల ఏర్పాటులో అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండే విధంగా చూడాలని, నూతనంగా నిర్మాణ అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద టాయిలెట్లు నిర్మించాలని పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామూహిక టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని. రాబోయే 4 నెలలో చేపట్టే పనులకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన చోట చిన్న, చిన్న చెక్ డ్యాంలను నిర్మించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలని, గ్రామ సభలను ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకుని చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో వ్యవసాయ పొలాలకు అవసరమైన రోడ్డు నిర్మాణ పనులను పొలం బాటలు కార్యక్రమం కింద చేపట్టాలని, అవసరమైన మొక్కలు నర్సరీలో పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి డిఆర్డిఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి!

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్!!**





**అక్షర విజేత ,శివంపేట.**

మెదక్ జిల్లా గ్రంధాలయ సమస్త చైర్మన్‌గా చిలుమూల సువాసన రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియమించడం జరిగింది. ప్రమాణస్వీకార కార్యక్రమం మెదక్‌జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో 04-11-2024. ఉదయం 11:00 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తెలిపారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## సర్వేతో అణగారిన వర్గాలలో సరికొత్త వెలుగు



**అక్షరవిజేత,దేవరకొండ**

కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పైపి నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరై,సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై ముఖ్య నాయకులకు కార్యకర్తలకు వివరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేస్తున్నాం అన్నారు బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,నాగర్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు

## ఏర్గట్లలో ఘనంగా కార్తీక దామోదర దీపోత్సవం



**అక్షర విజేత, ఏర్గట్ల :**

సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా కార్తీక దామోదర మాస దీపోత్సవ ఉత్సవాలు ఏర్గట్ల గ్రామం లో శనివారం ఘనంగా నిర్వహించారు . సాయంత్రం 6.00లకు నగర సంకీర్తనతెలంగాణ తల్లి విగ్రహం(బస్టాండ్) నుండి గ్రామ సంకీర్తన మొదలై హై స్కూల్ ,మార్కెట్ ,గుండం, సార్గమ్మ ,గాంధీ ,మార్కండేయ ఆలయం ముందునుండి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద ముగిసింది అనంతరం దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా కార్యక్రమాల్లో భాగంగాశ్రీమాన్ నరహరి ప్రభుజి దివ్య ప్రవచన సంకీర్తనలు, కార్తీక దామోదర దీపోత్సవం-దీపారాధన, దివ్య ప్రసాదవితరణ జరిగింది. ఈ కార్యక్రమం ఇస్కాన్ మందిర్ శ్రీమాన్ నరహరి ప్రభుజి నేతృత్వంలో జరిగింది. శ్రేష్ఠమైన మాసం శ్రీ కృష్ణ పరమాత్మ కు అత్యంత ఇష్టం అయిన ఈ పవిత్ర మాసంలో ఆ భగవంతుడి నామాన్ని జపించిన, కృష్ణ భగవానుడికి దీపారాధన చేసిన ఎన్నో వందల రేట్ల సుకృతి కలుగు తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలోఏర్గట్ల గ్రామ వాసులు, కృష్ణ చైతన్య.సంఘం భక్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాలకు పల్లికొండా విద్యర్థులు ఎంపిక



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈనెల 1వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ హాకీ అండర్-17 సంవత్సరాల బాల బాలికల ఎస్.జి.ఎఫ్ విభాగములో, గౌతమ్ రాణా తనూజ ఎంపిక అయ్యారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో సంగారెడ్డిలో జరుగు రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాలలో గౌతమ్ రాణా పాల్గొంటారని ఫీజికల్ డైరెక్టర్ చిన్నయ్య తెలిపారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గౌతమ్, రాణా, తనూజ ను అభినందించారు.

## ధర్మపీఠం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు ఆహ్వానం

**అక్షర విజేత, ఏర్గట్ల :**

జాతీయ పత్రికా దినోత్సవం నవంబర్ 16, రోజు సందర్భంగా ధర్మపీఠం విశ్వమానవ వికాసకేంద్రం ఆధ్యర్యంలో డిజిటల్ పత్రిక ప్రింట్ మీడియా, సోషల్ మీడియా, యూ ట్యూబ్ మీడియా రంగాల్లో విశేష కృషిచేస్తున్న విలేకరు-జర్ణలిష్టు, ఎడిటర్ కు ఆయారంగాల్లో ఒకరికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు జిల్లాల వారిగా ఒకరికి ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుందని మానవీయ కోణంలో ఆలోచింపజేసే సమాజ ప్రయోజనాలే పరమావధిగా వార్త కథనాలురాసి ప్రచురించిన, సోషల్ మీడియా యూట్యూబ్ లొ ప్రసారం చేసిన వారి కృషికి రాష్ట్రస్థాయిలో "ధర్మపీఠం" ఉత్తమ జర్నలిస్టు అవార్డులను తెలంగాణలోని ముప్పై మూడుజిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంసపత్రం ఇవ్వడం జరుగుతుందని ఇద్దరికి ధర్మపీఠం ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇవ్వడం జరుగుతుందని ధర్మపీఠం విశ్వ మానవ వికాసకేంద్రం సేవాతత్పరుడు కూచన మల్లయ్య మహర్షి ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే, ఇక్కడ ఏలాంటి ఫీజు లేదు మీరు చేయాల్సిందల్లా జర్ణలిష్టు, ఎడిటర్ అయితే, పేరు, చిరునామా, చేస్తున్న పత్రిక లేక సోషల్ మీడియా యూట్యూబ్ సంస్థ పేరు, వార్తా కథనం సంస్థ ఎడిటర్ లేక మేనేజర్ తో దృవీకరణ పత్రం అలాగే ఎడిటర్ అయితే ఆ సంస్థ యజమాని లేక మేనేజర్ పేరుతో దృవీకరణ పత్రం నవంబర్ 8 రోజు సాయంత్రం 5 గంటల్లోపు పెద్దపల్లి జిల్లా, చిరునామా ఈ 7095026350 వాట్ప్ నంబర్ కు పంపించాలని యుట్యూబ్ కథనాలు 5 నిమిషాలలోపు ఉండాలి గడువుదాటి పంపిన ఎంట్రీలు పరిశీంచబడవని తెలియజేశారు.


## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గత 5 రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తి చనిపోయాడని అతనికి సంబంధించిన సంబందికులు ఎవరైనా ఉంటే 1వ టౌన్ పోలిసు సిబ్బందిని సంప్రదించగలరు. దయచేసి మీ మీ వాట్సప్ సముహాలకు పంపగలరు. వారి కుటుంబ సభ్యులకు ఉంటే సమాచారం అందే అవకాశం ఉంటుంది.

## అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి




- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి
- తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శు భ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, తాలు, తప్ప పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయ్యిందని, అవసరమైన అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యిందని, జిల్లాలో 90 మిల్లులు అండర్ టేకింగ్ ఇచ్చాయని మంత్రి దృష్టికి తేగా, కలెక్టర్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదే తరహా చొరవ చూపుతూ ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతంగా జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి గంగవ్వ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**-ఇంచార్జీ పోలీస్ కమీషనర్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదని ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదని, విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని ఇంచార్జ్ పోలీసు కమిషనర్ సిందూ శర్మ పేర్కొన్నారు. ఎక్కువ శబ్దంతో డి.జె లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జె ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్(ఏసిపి) అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందు గా పోలీస్ కమీషనర్ గారి అనుమతి తీసుకోవాలి. మాల్స్, సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని,ఈ డ్రోన్ల ఉపయోగం వలన జన జీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు, ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. నిజామాబాద్ జిల్లాలో "ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్ లను అనుమతించ రాదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యక రమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ముఖ్య గమనిక పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించి నయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, ఎస్ఐ లకు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు నవంబర్ 1 నుండి 15 వరకు అమలులో ఉంటుందని కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరని కోరారు.

## వ్యవసాయ భారత్ లో ఆకలి అరుపులు



స్వాతంత్ర్య భారతదేశంలోఇవాళ్టికి తిండి సమస్య (ఆహారం) ఉందంటే అతిశయోక్తి కాదు.తినడానికి తిండిలేక, తాగేందుకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు చాలా మంది ఉన్నారు. దేశంలో 19 కోట్ల మందికి పైగా తిండిలేక ఉన్నట్లు జాతీయ ఆరోగ్య నివేదిక తెలిపింది. ఒక వైపు ఉత్పత్తి, సమార్థ్యం పెరిగినప్పటికీ పేదలు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో, ఆకలిచావులు ఎందుకు పెరుగుతున్నాయో అంటే సమాధానం మాత్రం దొరకడం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ముఖ్యంగా కావాల్సినవి కూడు, గూడు, గుడ్డ. మరి ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నట్లే. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అమలు చేయాల్సిందే అని గతంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపచం ఆకలి సూచీలో భారత్ ర్యాంక్ చూస్తే ఘోరంగా పడిపోతోంది. ప్రస్తుతం ఉన్న ఆహారం, వస్త్రాలను వదలుకునే పరిస్థితి వస్తోంది. 2014లో 55వ స్థానం, 2024కి వచ్చేసరికి 105 స్థానానికి పడిపోయింది. పొరుగు దేశాల కంటే దీన స్థితిలో ఉన్నాం. మన ప్రకృతి, వనరులను సరిగా ఉపయోగించుకోలేని దుస్థితిలో ఉన్నాం.

దేశంలో భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలతో సమాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పట్టెడన్నం కోసం బాధ్యుల సంఖ్య పెరిగిపోతోంది. మరి మనం ఎవరిని నిందించాలి, నిలదీయాలి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(%ూ%) ప్రకారం పౌరులందరికీ నాణ్యమైన తిండిని అందించాల్సినవసరం ప్రభుత్వాలపై ఉంది. ప్రస్తుతం దేశంలో ఆహార సమస్య లేదంటున్నాయి. మరి ఆకలి చావుల సంఖ్య ఉండకూడదు కదా..? ప్రపంచ ఆహార సూచిక (%+ఎ×%) ఫోకస్ చేయాల్సిన అంశాలను తెలిపింది. ఈ ఏడాది నివేదికలో భారత్ స్కోర్ 27.3 ఉందంటే ఆకలి తీవ్రత ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది. ఇదే కాదు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగినట్లు నివేదిక చెబుతోంది.

దేశంలో ఆహార భద్రత ఉందని, ఇతర దేశాలకు ఉత్పత్తి చేసే స్థాయిలో ఉన్నామని మొన్నటి సమావేశంలో ప్రధాని మోదీ ఊదురగొట్టారు. నివేదికలు చూస్తే మాత్రం మరో రకంగా ఎందుకుంటున్నాయి. దేశంలో భారీగా పౌష్టికాహార బాధితులు ఉన్నారంటే దానికి ప్రధాన కారణం పేదరికమే. కానీ ప్రధాని మాత్రం పేదరికం తగ్గిందని చెప్పుకుంటున్నారు. ఇవాళ దేశంలో ప్రతి ఇద్దరిలో ఒక మహిళ రక్తహీనతతో బాధపడున్నది. అది కూడా పేదల వర్గానికి చెందిన వారే. ఇదే పరిస్థితి కొనసాగితే 2025 నాటికి ఐరాస విధించిన పౌష్టికాహార లక్ష్యాలను, 2030 సుస్థిర అభివృద్ధికి చేరుకోవడం సవాలు గానే ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేదలపై దృష్టిపెట్టి పౌష్టికాహారాన్ని పేదలకు దగ్గర చేసే ప్రయత్నాలు చేయాలి. వ్యవసాయం, ఆహార భద్రతపై మరిన్ని చర్యలు చేపట్టి.. ఆకలి చావులు లేకుండా, ఆహార సమస్య లేని దేశంగా మార్చే ప్రయత్నం చేయాలి

పట్ట.హరిప్రసాద్

# ఉత్సాహంగా జిల్లాస్థాయి యోగా పోటీలు



**- ఉద్యోగులకు యోగా శిక్షణ యోగాతో సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం.**

**- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి.**

**అక్షరవిజేత,కరీంనగర్:**

అలసటను దూరం చేస్తూ మానసిక దృఢత్వాన్ని అందిస్తూ నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుండి నిర్వహించనున్నట్లుకరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు జిల్లా క్రీడలు యువజన శాఖ యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం యోగా చేయడం తప్పనిసరి అన్నారు తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయాలేదో ఏమి చేయలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు చూస్తే ఆనందం గర్వంగా ఉందన్నారు వీరిలో ఎముకలు కండరాలు ఉన్నాయా అనే సందేహంతో రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు ఇటీవల జరిగిన జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన దీపక్ కు స్వర్ణ పథకం సాధించిన స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నవ్వడం కూడా యోగాలో ఒక భాగమని తెలిపారు కరోనా సమయంలో యోగా చేయడం వలన చాలామంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నా రని మరో అతిథి అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు జిల్లాలో యోగా అభివృద్ధికై విశేషంగా కృషి చేస్తున్న కలెక్టర్ కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్వర్ణ పతక విజేత దీపక్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సుధాకర్ జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి ఎన్ సిద్ధారెడ్డి తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి జనార్దన్ రెడ్డి కోచ్ లు వి కిష్టయ్య రామకృష్ణ మల్లేశ్వరి ఉప్పాల శ్రీనివాస్ ఆనంద్ కిషోర్ బి సుష్మ ప్రశాంత్ కోటేశ్వరరావు ప్రవీణ వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య శ్రీనివాస్ నారాయణ ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 300 మంది ఉద్యోగస్తులు క్రీడాకారులు 8-17 17-21 21-30 30-50 50ం వయసు విభాగాపు పోటీల్లో పాల్గొన్నారు సమావేశానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి అనంతరం ఈ పోటీలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు

**ఆకట్టుకున్న కలెక్టర్ తల్లి** ఆమె కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాతృమూర్తి ప్రవమయి ఆచార్య యోగ పై ఉన్న మక్కువతో ఓ సాధారణ క్రీడాకారిణిగా పోటీలో పాల్గొంది నిత్యం తాను వేస్తున్న ఆసనాలను పోటీల సందర్భంగా తనలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక దొరికిందని అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అద్వితీయ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా రజత పతకాన్ని కైవసం చేసుకోవడమేగాక తన కూతురు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా జ్ఞాపిక తీసుకోవడం సర్వత్ర ఆకట్టుకుంది ఇది తమ జీవితంలో మరుపురాని ఘట్టమంటూ ఇరువురు వ్యాఖ్యానించడం కొసమెరుపు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి





**ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి.**

**రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు.**

**అక్షరవిజేత,కరీంనగర్:**

ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహన్ అధికారులకు సూచించారు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్ ఇతర సామగ్రి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు దొడ్డు సన్న రకం ధాన్యం కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేసి వేరువేరుగా స్టోరేజ్ చేయాలన్నారు జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరిట ధాన్యం కోతలు విధించవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని జీఓ 27 పై చర్చించాలని రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు

కరీంనగర్ జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు కరీంనగర్ జిల్లావ్యాప్తంగా 340 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు 303 కేంద్రాలకు రైతులు సుమారు 22,600 క్వింటాళ్ల పంటను తీసుకొచ్చారని అన్నారు 28 కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు జిల్లాలో మొదట చిగురుమామిడి మండలంలో మూడు రేణిగుంటలో ఒక కేంద్రం ప్రారంభించామన్నారు ఎప్పటికప్పుడు మండల స్పెషల్ అధికారులు సివిల్ సప్లై అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.జిల్లాలో 153 మిల్లులు ఉండగా పంట తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పుకొచ్చారు మిల్లర్ల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎం రజనీకాంత్ డీఎస్ఓ నర్సింగారావు డీసీఓ రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**

నిజామాబాద్ నగరంలో శనివారం తెల్లవారుజామున పొగ మంచు కమ్మేసింది. పొగ మంచు కమ్మేయడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. తెల్లవారు 5.00 గంటల నుంచి పొగ మంచి నగరాన్ని కమ్మేయడంతో భవనాలతో పాటు చెట్లు కనపడకుండా పోయాయి. ప్రధాన రోడ్లు సైతం పొగ మంచుతో కనబడకుండా పోయాయి. ఉదయం 8 గంటల వరకు ఇదే దుస్థితి నెలకొంది.

## మాతృభాష లంబడీగా నమోదు చేయించుకోవాలి



**అక్షరవిజేత,దేవరకొండ**

రాష్ట్ర ప్రభుత్వం 6 నుండి చేపడుతున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణాంకాల్లో గోర్ మాటీలు తమ మాతృభాష లంబాడీ అని తెలపాలని తెలంగాణ లంబాడి జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మాతృభాష తెలుగు అని తెలిపి తీవ్రంగా నష్టపోయామన్నారు. ప్రస్తుత సర్వే అప్లికేషన్ ఫాంలో లంబాడీ భాష మాట్లాడే ప్రతి ఒక్కరు మాతృభాష లంబాడీగా నమోదు చేయించు కోవాలని ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆకాశదీపోత్సవం



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రోజు కార్తీక మాసం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు హరి పంతులు దంపతులు ఆకాశ దీపాన్ని వేలిగించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు దేశాయి రాజశేఖర్ శర్మ మాట్లాడుతూ శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం కావున ఆకాశ దీపాన్ని వెలిగిస్తారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని శ్రీరామ్ జయరాం,జై జై రామ్ అను నినాదాలతో భజనలు చేస్తూ వెలిగించారు. ఈ కార్యక్రమంలో బేతి నరేందర్ రెడ్డి,అర్థం లక్ష్మణ్,రమేష్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,కార్తీక్ శర్మ,తలకోక్కుల ప్రభాకర్,ఆంజనేయులు,జ్యోతి రిపోర్టర్ దొడ్డాచారి,నర్సారెడ్డి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ చార్జీలు 40 శాతం పెంచిన సీఎం రేవంత్ రెడ్డికి



**అక్షర విజేత మహేశ్వరం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాసంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. కందుకూరు, చంద్రాయణ గుట్ట బాలుర గురుకుల పాఠశాలలు, కందుకూరు, రాజేంద్రనగర్, కార్వాన్ కళాశాలల తరపున ప్రిన్సిపాల్ పి దీప,మాట్లాడుతూ 'ఎంతో కాలం నుంచి డైట్ చార్జీల విషయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పట్టించుకోని సమస్యలను పరిష్కరించిన తెలంగాణ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి,కి ఉపాధ్యాయ బృందము మరియు విద్యార్థుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపార.

## దత్తత ఉత్తర్వులు జారీ



**కరీంనగర్,అక్షరవిజేత:**

కరీంనగర్ బాలసదనంకు చెందిన 10 సంవత్సరాల బాలికను కరీంనగర్ జిల్లాకు చెందిన దంపతులకు గత ఆగస్టులో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చారు అందుకు సంబంధించిన దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ ఆఫీస్ లో శనివారం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలిక చదువు తల్లీ తండ్రులతో ఉన్న అనుబంధం గురించి అడిగి తెలుసుకున్నారు పిల్లలు లేని దంపతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి డీసీపీవో దుర్థన పర్వీన్ పిఓ ఎన్ఐసీ తిరుపతి సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



- **ఎలాంటి పేపర్లు లేని 32 మోటార్ సైకిళ్ళు, డీసీఎంలు 04, ఆటోలు 04, కార్లు 02, సీజ్**
- **ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్:**

పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

ఎలాంటి పేపర్లు లేని 32 మోటార్ సైకిళ్ళు, డీసీఎంలు 04, ఆటోలు 04, కార్లు 02, సీజ్ చేయడం జరిగింది.నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది

శనివారం రోజు సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా పోలీస్ డిపార్ట్మెంట్ తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి. పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు. నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చు, లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. శనివారం రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. కాలనీలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి . పోర్టల్ ( డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ .సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ ) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.